ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా

# అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనాకు వివారించారు.రాష్ట్రవ్యాప్తంగా శనివారం

మిగతా 5 లో

17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
18 సోమవారం, మార్చి 2024 పేజీలు: 08

## 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలి

### జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్



కడప మేజర్‌న్యూస్: జిల్లాలో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎలాంటి సంఘటన లు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ అన్నారు.ఆదివారం స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా ఎస్. ఎస్. సి. పరీక్షల పర్యవేక్షణ అధికారి ఎం. వి. కృష్ణ రెడ్డి, డిఈఓ ఎం. అనురాధ లతో కలసి జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలపై పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా నందు 18.03.2024 నుండి 30.03.2024 వరకు జరగబోవు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి 153 పరీక్షా కేంద్రాలను

మిగతా 3 లో



# నువ్వా,,నేనా?

- రాయచోటి గడికోటదా, మండిపల్లిదా!
- ప్రచారంలో దూసుకుపోతున్న అధికార, ప్రతిపక్షాలు
- మైనార్టీల పై దృష్టి పెట్టిన ఇరు పక్షాలు
- మరి మైనార్టీల మద్దతు ఎవరికో?



రాయచోటి ఒకప్పుడు నియోజకవర్గ కేంద్రంగా ఉన్న ప్రాంతం. ప్రస్తుతం అన్నమయ్య జిల్లా కేంద్రంగా మారడంతో రాయచోటికి అత్యధిక ప్రాధాన్యత లభించింది. మరి కొత్తగా ఏర్పడిన జిల్లా కేంద్రంలో ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల్లో బరిలోకి దిగిన అభ్యర్ధులకు గెలుపు కీలకము కావడంతో ఈసారి రాయచోటి ఎన్నికల రణరంగం హెూరాహెూరీగా మారే అవకాశం కనిపిస్తుంది. రాయచోటిలో వైఎస్ఆర్సిపి, టిడిపి నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు సుదీర్ఘ రాజకీయ అనుభవం గల కుటుంబం నుంచి వచ్చిన వారే కావడం తో ప్రచారంలోనే ఈసారి ఎన్నికలు ఎలా జరగనున్నాయో తెలియజేస్తున్నారు.

5 లో

## మామా, నాయకులు

# వస్తున్నారు!

- ఏమి మాట్లాడాలి అనుకున్న ఇప్పుడే మాట్లాడు
- ఎన్నికలు అయిపోంతే కనిపిస్తారో లేదో?
- నాయకుల విన్యాసాలను చూద్దాము రారండి
- గ్రామాలలో ప్రత్యక్షమవుతున్న నాయకులు
- మొదలైన ఎన్నికల సందడి

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: మామా నాయకులు వస్తున్నారు ఎప్పుడో ఐదు ఏళ్ల క్రితం చూసాం, తర్వాత దర్శనమే లేదు. మనం ఉన్నామో పోయామో అనే ధ్యాస కూడా నాయకులకు లేకపాయే. ఇప్పుడు ఎన్నికలు మొదలవడంతో వారు చేసే విన్యాసాలు చూద్దాం రారండి అంటూ గ్రామాల లోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఐదేళ్లకోసారి ఎన్నికల సమయంలో నాయకులు గ్రామ గ్రామాన్ని ఇంటింటిని చుట్టి వేసి రకరకాల విన్యాసాలతో ఓట్లు రావట్టేందుకు చేయవలసిన పనులన్నీ చేస్తారు. అయితే ఒక్కసారి ఎన్నికలు అయిపోతే మాత్రం సామాన్యుడు ఆ దొరవారిని కలవాలంటే అది అసాధ్యమే అవుతుంది. ఒకవేళ ఆ నాయకుడు వారి గ్రామానికి వచ్చిన చుట్టూ భజన పరులు, అధికారులు, నాయకులు పెత్తనం చేస్తూ సామాన్యులను దగ్గరకు రాకుండా నానా హంగామా చేస్తారు. మరి వంగి వంగి దండాలు పెట్టించుకున్న నాయకుడైన ప్రజలను కలిసి మనం ఇచ్చిన హామీలను నెరవేరుద్దామని ఆలోచిస్తారంటే నూటికి ఒకరో ఇద్దరో అలాంటి నాయకులు ఉన్నారు. మిగిలిన వారందరూ అటువైపు కన్నెత్తి చూసే పరిస్థితి కూడా లేదు. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల నగరా మోగడంతో పార్టీలకు నాయకులు అంతరిక్షంలో నుండి వచ్చినట్లు జన జీవన స్రవంతిలోకి వస్తున్నారు. మరి సామాన్య ఓటరు ఇప్పుడు ఏం చేయాలి. గత



ఎన్నికల్లో తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తిరిగి తమ ఎదుటకు వస్తున్న నాయకులకు సరైన గుణపాఠం చెప్పాలా లేక పని చేసినా చేయకపోయినా ఆ పార్టీని చూసి ఓటు వేసేద్దాం లే, తరువాత ఎలా జరిగితే అలా జరుగుతుందని నిశ్శబ్దంగా ఉండాలా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. మొత్తానికి ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల పండక్కు కొత్త అల్లుళ్ళు వచ్చినట్లు నాయకులు వస్తుంటే, ఆ అల్లుళ్లకు ఆహారం అయ్యేందుకు ఓటర్ మామలు సిద్ధంగా లేరని, తమ సమస్యలు పరిష్కరించిన వారికి ఓట్లు వేసే అవకాశం ఉందని పలువురు ఓటర్ లు తెలియజేస్తున్నారు. మొత్తానికి ఎన్నికల వేడి మొదలవడంతో ఇక నాయకులు చేసే విన్యాసాలతో ప్రజలకు మంచి టైం పాస్ అయ్యే అవకాశం మెండుగా ఉంది. ఈసారైనా తమకు మంచి చేసే నాయకుడిని ఓటర్లు ఎన్నుకుంటారో లేక మనీ తో మాయ చేసే నాయకున్ని ఎన్నుకుంటారో వేచి చూడాలి

## ఇక్కడి అధికారులకు ఎన్నికల కోడ్ పట్టదా?

### యదేచ్ఛగా అధికార పార్టీ హెూర్డింగులు దర్శనం

### పట్టించుకోని స్థానిక అధికారులు

### ఇలా అయితే ఎలక్షన్ సజావుగా సాగేదెలా?



అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్: దేశంలో ఎన్నికల కోడ్ వచ్చి 24 గంటలు అయ్యింది. ఎన్నికల కోడ్ ప్రకారం ప్రతి అధికారి నడుచు కోవాలని అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అయితే కొంతమంది అది కారులకు మాత్రం ఇవేమీ పట్టినట్లు కనిపించడం లేదు. ఎందుకు ఉదా హరణగా అధికార పార్టీ బ్యానర్లు ఇప్పటికీ వెలుగు చూస్తూనే ఉన్నాయి. మరి కోడ్ ను తుంగలో తొక్కి మరి కలెక్టరేట్ 10 కిలోమీటర్ల దూరం కూడా లేని రామాపురం మండలంలో అధికార యంత్రాంగం అధికార పార్టీ నాయ కులపై ఉన్న ప్రమో లేక నిర్లక్ష్యమో అర్థం కావడం లేదు గానీ, రామాపురం మండలం కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి లో చిట్లూరు గ్రామంలో అధికార పార్టీకి చెందిన బ్యానర్ ఎలక్షన్ కోడ్ వచ్చిన 24 గంటలు గడిచినా కూడా అలాగే దర్శనమిస్తున్నాయి. ఈ బ్యానర్లు తొలగించ కుండా ఎన్నికల కోడ్ ఉన్నా కూడా

మిగతా 2 లో

## కొవ్వూరు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో 29వ రోజు ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కిఘన స్వాగతం పలికిన కౌన్సిలర్ కొవ్వూరు స్వాతి ,ఇన్చార్జి కొవ్వూరు చైతన్య రెడ్డి,సీనియర్ నాయకులు కొవ్వూరు రమేష్ రెడ్డి. అపూర్వ ఆదరణ చూపించిన 21వ వార్డు ప్రజలు,ప్రతి గడపలో అందిన జగనన్న సంక్షేమ పథకాలు, మున్సిపాలిటీ పరిధిలో 29వ రోజు ఎన్నికల ప్రచారం లో భాగంగా వై సి పి అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మరొకమారు తనకు ఎమ్మెల్యేగా ,ఎంపీగా అవినాష్ రెడ్డి కి ,సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అవకాశం కల్పించాలని ,మంచి చేసి ఉంటేనే ఆదరించాలని ఆయన వార్డు లోని ,గడపలోని ఇంటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించడం జరిగింది. శివాలయం చైర్మన్ కొత్త మిద్దె రఘురాం రెడ్డి, ఆదర్శ కాలనీ యువత, ఇతర ముఖ్య నాయకులు ,కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## చమర్తి ఆధ్వర్యంలో ప్రజాగళం సభకు భారీగా తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు



రాజంపేట మేజర్‌న్యూస్: టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు చిలకలూరిపేటలో సంయుక్తంగా నిర్వహిస్తున్న "ప్రజా గళం" భారీ బహిరంగ సభకు రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గన్నేరు సుబ్బ నరసయ్య నాయుడుతో పాటు సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## చిన్న దండ్లూరులో ఎన్నికల ప్రచారం



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న దండ్లూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి సరస్వతమ్మ, భార్య జ్యోతమ్మ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ఇంటింటి ప్రచారంలో భాగంగా మినీ మేనిఫెస్టోను అందిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి భూపేష్ సుబ్బిరామిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి , సీఎంగా చంద్రబాబు నాయుడు ని గెలిపించాలని కోరారు. ప్రతి మహిళా అభివృద్ధి చెందాలన్న, యువతకు ఉద్యోగాలు ఉపాధి కలగాలన్న తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రామచంద్రారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, రాముడు, గోపాల్, పవన్ కుమార్ రెడ్డి, రామాంజనేయులు, నాగేశ్వర్ రెడ్డి,వెంకట్రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ 6 తో ప్రజలు సుభిక్షం

### - టిడిపి అభ్యర్థి ఎమ్.రవీంద్రనాథ్ రెడ్డి

### - టిడిపి కండువా ధరించిన 18 కుటుంబాలు



వేంపల్లె మేజర్ న్యూస్: సూపర్ 6 పథకాలతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉంటారని పులివెందుల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పాములూరు గ్రామంలో మహబూబ్ బాషా, హాజీ బాషా, బాబావల్లి, రఫీ, షఫీ, వల్లి, ఆరీఫ్, మస్తాన్ వలి, శ్రీ రాములు, శివ హుస్సేన్ బాషా, మహమ్మద్, శివ గంగాధర్, అబ్దుల్ తదితర 18 కుటుంబాలు టిడిపిలోకి చేరాయి. ఎమ్.రవీంద్రనాథ్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రాభివృద్ధి, ప్రజాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. సిఎం జగన్ అన్ని వర్గాల ప్రజలకు మోసం చేశారని ఆరోపించారు. సంక్షేమం పేరిట సంక్షోభం సృష్టించిన ఘనత జగన్ దేనన్నారు. యువత ఉపాధి కోసం ప్రతి ఏటా జాబ్ క్యాలండర్ విడుదల చేస్తామని వైకాపా నమ్మబలికి.. మోసగించిందన్నారు. టిడిపి ప్రభుత్వంలో మైనారిటీలకు సంక్షేమాభివృద్ధి జరిగిం దన్నారు. షాదిఖానలు, దుల్హన్ పథకం, ఇమామ్ లకు, మౌజన్ లకు గౌరవ వేతనం కల్పించింది టిడిపి ప్రభుత్వమేన్నారు. వచ్చేది టిడిపి ప్రభుత్వ మేనని.. ప్రజల నుంచి మంచి ఆదరణ ఉందన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనకు విజయాన్ని అందించాలని కోరారు. పేదల అభ్యున్నతి.. అభివృద్ధి టిడిపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామ మునిరెడ్డి, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథ రెడ్డి, ఎన్ఎస్ దర్బార్, ఆర్వీ రమేష్, కిషోర్, చంటి,నాగభూషణం, బాలకృష్ణారెడ్డి, పాపిరెడ్డి, మహమ్మద్, షరీఫ్, తెలంగాణ వలి, అల్లాబకష్, డక్కారమేష్, వేమా కుమార్,

### అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ గా బత్తిని నాగమల్లి రెడ్డి..

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్, మార్చ్ 17: తంబళ్లపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీ వేమారెడ్డిగారి పల్లెకు చెందిన సీనియర్ లాయర్ బత్తిని నాగమల్లి రెడ్డిని తంబళ్లపల్లె జె సి జె కోర్టులో గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లీడర్ గా ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం నియామక ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. ఆయన ఇకపై అసిస్టెంట్ ప్లీడర్ గా తంబళ్లపల్లె కోర్టులో కొనసాగనున్నారు. ఈయన తంబళ్లపల్లి, మదనపల్లిలో గల కోర్టులలో న్యాయవాదిగా క క్షిదారులలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆయన ఎంపికపై తంబళ్లపల్లె జెసి జె కోర్టులోని న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## మా మిత్రుడు గెలుపు కోసం కృషి చేస్తాం...



ములకలచెరువు, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె టిడిపి జనసేన బిజెపి అభ్యర్థి జయ చంద్రారెడ్డి గెలుపు కోసం తాము కృషి చేస్తామని జయచంద్ర రెడ్డి బాల్య మిత్రులు తెలిపారు. ములకలచెరువు జిల్లా పరిషత్ హై స్కూల్లో 1991- 92 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న జయచంద్ర రెడ్డి మిత్రులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు కుటుంబానికి చెందిన జయ చంద్రారెడ్డి టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. తమ మిత్రుడైన జయచంద్ర రెడ్డి గెలుపు కోసం శక్తి వంతెన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నిర్వహించే ప్రచార కార్యక్రమంలో పాల్గొని తమ బంధుమిత్రులతో చర్చించి తెదేపా గెలుపుకు కార్యచరణ తీసుకుంటామని తెలిపారు. అనంతరం టీడిపి అభ్యర్థి మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుద్యోగ యువత అధికంగా ఉందని, ఉపాధి అవకాశాలు లేక చాలామంది వలసలు వెళ్తున్నారని అన్నారు. వలసలు నివారణకు తెదేప అధికారంలోకి రాగానే ప్రత్యేక పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో షఫీ, రమంజుకు, రామకృష్ణ, అయూబ్ , రమనప్ప, మాధవ రెడ్డి , షామీర్ , రమణ, మునీర్, మాజి సర్పంచ్ చంద్ర శేఖర్, జాన్, సుజాత, కల్పన రెడ్డి, రాజేశ్వరి, షాజహాన్, భవాని, అయిషా, హరిత, అమరావతి, జయచంద్ర, వెంకట్రామన్, మురళి, వాణీ, చంద్ర, లక్ష్మికళావతి, మహేష్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇక్కడి అధికారులకు ఎన్నికల కోడ్ పట్టదా?

మొదటిపేజీ తరువాయి

అధికారులు నిర్లక్ష్యంగా ఏకపక్షంగా వ్యవహ రిస్తున్నారనే అనుమానాలు కలుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పట్టుమని పది కిలోమీటర్లు దూరంలో జాతీయ రహదారి, రాయలసీమలో పేరు పొందిన గంగమ్మ జాతర క్రాస్ రోడ్డు వద్దఉన్న ఈ బ్యానర్ తీయకపోవడంతో ఎన్నికలు కూడా అధికారులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తారా అని ప్రజల్లో అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ బ్యానర్ ఉన్న ప్రదేశానికి ఎదురుగానే చిట్లూరు సచివాలయం ఉండడం చూస్తుంటే ఎన్నికల కోడ్ విషయంలో ఈ మండలంలోని అధికారుల నిర్లక్ష్యం కొట్టు వచ్చినట్లు కనిపిస్తుంది. మరి ఇప్పటికైనా ఎన్నికల నిబంధనలను పాటిస్తారో లేక పాతరెస్తారో వేచి చూడాలి.

## వైకాపా పతనానికి కౌంట్ డౌన్ మొదలైంది

### - షాజహాన్ బాషాను విమర్శిస్తే సహించేది లేదు

### - వైకాపా నాయకులపై విరుచుకుపడ్డ టిడిపి నాయకులు



మదనపల్లె,మేజర్‌న్యూస్: వైకాపా పతనానికి కౌంట్ డౌన్ మొదలైందని మదనపల్లె షాజహాన్ బాషా మీద వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని వైకాపా నాయకులపై విరుచుకుపడ్డారు.ఆదివారం బెంగుళూరు బస్టాండు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టిడిపి మైనార్టీ నాయకులు,ఇతర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థిగా షాజహాన్ బాషాను ప్రకటించగానే స్థానిక వైకాపా నాయకులకు వణుకు మొదలైందన్నారు.త్వరలో జరుగబోవు ముప్పై వేల ఓట్ల మెజారిటీతో షాజహాన్ గెలుస్తారని,ఇందుకు పది లక్షల రూపాయల పందెం కాయాలనిమదనపల్లె వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు.మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలు ముస్లిం మైనార్టీలకు ఏమి చేశారో బహిరంగ చర్చకు రావాలన్నారు.షాజహాన్ బాషాను ప్రజల మనిషిగా అభివర్ణించిన టీడీపీ నేతలు రాబోయే ఎన్నికలలో ఆయన ముప్పై వేల పైచిలుకు మెజారిటీతో గెలుస్తారని ప్రకటించారు.టీడీపీ హయాంలో మతకల్లోలాలు లేవని చెబుతూ అధికారం కోసం మత కల్లోలాలు జరిపే విషసంస్కృతి వై.ఎస్.కుటుంబానిదేనన్నారు.ఈ ఐదేళ్ల కాలంలో ముస్లిం మైనార్టీలు హత్యలకు గురయ్యారని,దాడులు,దౌర్జన్యాలు జరిగినా సీఎం జగన్,మంత్రి పెద్దిరెడ్డి ఎందుకు నోరు మెదపలేదన్నారు.ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం పాటుపడిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడేని గుర్తు చేశారు.అభివృద్ధి అంటే ఏమిటో మదనపల్లెలో 15 సంవత్సరాల క్రితమే చేసి చూపెట్టిన ఘనత షాజహాన్ భాషాదేనని కితాబునిచ్చారు.వక్ఫ్ బోర్డు ఆస్తులు,నిధులు కాపాడి మైనార్టీలకు అండగా నిలిచిన గొప్ప నాయకుడు షాజహాన్ అని కొనియాడారు.ఇప్పటికైనా వైసీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని,లేని యెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నేతలు ఎస్.ఏ మస్తాన్,ఎస్.ఎం రఫీ,మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,నాగూర్ వలి,షంషీర్,మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పఠాన్ ఖాదర్ ఖాన్,బాలు స్వామి,నవీన్ చౌదరి,ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతబోలు సుధాకర్,గిరీష్,సర్పంచ్ ప్రభాకర్,తెలుగు యువత బావాజాన్,మహబూబ్ ఖాన్,దాదు,కత్తి లక్ష్మన్న,సంగం హరి,ఈశ్వరి,పణికర్ రెడ్డి,ఇంతియాజ్,బాలమాలి శేఖర్,హనుమంతు,జయచంద్ర,పూల మురళి,పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలి

ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా లో 581 పాఠశాలల నుండి 27858 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవడం జరుగుతుందని, ఇందులో 14269 మంది అబ్బాయిలు మరియు 13589 మంది అమ్మాయిలు పరీక్ష రాయడం జరుగుతుందని ఉదయం 9.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12.45 నిమిషముల వరుకు పరీక్ష నిర్వహిచడం జరుగుతుంది. పరీక్షా కేంద్రానికి విద్యార్థులను ఉదయం 8.45 నిమిషాల నుండి పరీక్షా కేంద్రం లోనికి అనుమతించడం జరుగుతుందన్నారు. అలాగే 153 పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెన్స్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ ను ఇవ్వడం జరిగినది, పరీక్ష కేంద్రాలకు 1320 ఇన్విజిలేటర్స్ ను 153 సిట్టింగ్ స్క్వాడ్ లను ఇవ్వడం జరిగిందన్నారు. పదవ తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా జరుపుటకు చీఫ్ సూపరింటిండెన్స్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ లకు తగు ఉత్తర్వులు జారీ చేయడమైనది. అన్ని పరీక్షా కేంద్రాలను " నో ఫోన్ జోన్ " గ ప్రకటించడం జరిగినదని మరియు ఎక్కడా కూడా మాస్ కాపీయింగ్ జరగకుండా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ విధించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రాన్ని మండల విద్యాశాఖాధికారి గారు తనిఖీ చేసి ఫర్నీచర్, వెంటిలేషన్, లైట్స్, ఫాన్స్, త్రాగునీరు మరియు టాయిలెట్స్ సౌకర్యాలు ఉండేలా చూసి అన్ని ఏర్పాట్లు చేయడమైనదన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి బస్సుల ఏర్పాటు చేయమని, కరెంటు డిపార్ట్మెంట్ వారికి పరీక్ష సమయంలో ఎటువంటి అంతరాయంలేకుండా చూడాలని సూచనలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. 07 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను, టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పరీక్షా కేంద్రానికి ఎవ్వరు కూడా ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళ్లకూడదన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం నందు పోలీస్ బందోబస్తు మరియు మెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేయడమైనదన్నారు. ప్రతి విద్యార్థి పరీక్షను ఎటువంటి ఇబ్బంది లేకుండా రాసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సమస్యాత్మక సెంటర్స్ నందు అదనపు సిట్టింగ్ స్క్వాడ్ లను మరియు కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.. ప్రతి ప్రశ్నాపత్రమునకు కోడ్ ఇవ్వటం జరిగింది. కావున పరీక్ష ప్రశ్నాపత్రములు ఏ పరీక్ష కేంద్రాం నుండి బయటకు వచ్చిన కఠిన చర్యలు తీసుకోవాటం జరుగుతుందని తెలియచేయడమైనదని అన్నారు. పరీక్ష నిర్వాహకులందరికి కార్డ్స్ ఇవ్వటం జరిగిందని చెప్పారు. పరీక్షలకు సంబంధించి సందేహాలు నివృత్తి చేయుటకు విద్యాశాఖాది కార్యాలయం, కడప నందు " 9573133385" నంబర్ తో కంట్రోల్ రూమ్ ను ఏర్పటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తవడం జరిగిందని ఆయన అన్నారు.

### ఆంధ్రప్రదేశ్, సార్వత్రిక పరీక్షలు:

జిల్లా నందు ఆంధ్రప్రదేశ్, సార్వత్రిక పరీక్షలకు సంబంధించి పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్, సార్వత్రిక పరీక్షలు ఈ నెల 18.03.2024 నుండి 27.03.2024 వరుకు, సమయం మధ్యాహ్నం 2.30 నుండి సాయంకాలం 5. 30 నిమిషముల వరకు నిర్వహించడం జరుగుతుందని సార్వత్రిక పరీక్షలకు గాను 41 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో 13 పదవ తరగతి పరీక్షా కేంద్రాలను మరియు 28 ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రలను ఏర్పాటు చేయడం జరిగింది. పదవ తరగతి పరీక్షకు 2408 మంది విద్యార్థులు హాజరవడం జరుగుతుంది, ఇంటర్మీడియట్ పరీక్షకు 7021 మంది విద్యార్థులు హాజరవడం జరుగుతుంది మొత్తం 9429 విద్యార్థులు ఆంధ్రప్రదేశ్, సార్వత్రిక పరీక్షలకు జిల్లా నుండి హాజరవడం జరుగుతుంది. అలాగే 26 మంది చీఫ్ సూపరింటెండెన్స్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ లను పదవతరగతికి, 56 మంది చీఫ్ సూపరింటెండెన్స్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ లను ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకై నియమించడం జరిగింది. 06 ఫ్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్, సార్వతిక పరీక్షలు జరుపుటకు పకడ్బందిగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.

# విధి నిర్వహణలో సచివాలయం ఉద్యోగి మృతిచెందడం బాధాకరం

**- సచివాలయం**

## ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గుడి నాగరాజు



మదనపల్లె, మేజర్న్యూస్ : విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ ఘాతానికి గురై సచివాలయం ఉద్యోగి మృతి చెందడం బాధాకరమని, మర ణించిన ఆ ఉద్యోగి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ, వార్డ్ సచివా లయం ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అనకాపల్లి జిల్లా,దేవరపల్లి మండలం, కొట్టపెంట సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ చిరంజీవి ఎన్నికల విధుల్లో భాగంగా ఆదివారం విద్యుత్ స్తంబానికి ఉన్న ఫ్లెక్సీని తొలగించే క్రమంలో విద్యుత్ షాక్ కు గురై మృతి చెందడం దురదృష్టకరమన్నారు.అక్కడ విద్యుత్ అధికారులు,సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.విధి నిర్వహణలో భాగంగా చాలామంది సచివాలయం ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు.మృతి చెందిన ఉద్యోగ కుటుంబానికి గ్రామ,వార్డు సచివాలయం ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

# హ్యాట్రిక్ విజేతగా ఎంపీ అవినాష్ రెడ్డి

## రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి





పులివెందుల మేజర్న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో కడప జిల్లా వైయస్సార్ సిపి అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయం అందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ లోక సభ స్థానాలకు శాసనసభ స్థానాలకు పూర్తిస్థాయిలో అభ్యర్థులను ప్రకటించగా ప్రధానంగా కడప జిల్లాకు సంబంధించి మొత్తం అధిక శాతం సిట్టింగ్ సభ్యులకే స్థానాలకు పదిలం చేస్తూ వారిని కొనసాగిస్తూ వారి పేర్లను ప్రకటించడం జరిగిందని వాటిలో భాగంగానే గడిచిన 10 సంవత్సరాలుగా జిల్లా ప్రజలకు నేను ఉన్నాను అంటూ భరోసా కల్పిస్తూ సామాన్య ప్రజలకు సైతం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎంతో ఓర్పుతో నేర్పుతో సహనంతో ప్రజలకు చేరువైనటువంటి జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కి మరోసారి అవకాశం కల్పించడం జరిగిందని ప్రధానంగా 2014లో తొలిసారి వైకాపా తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయగా మొత్తం ఆరు లక్షల 71000, 983 ఓట్లు అవినాష్ రెడ్డి కి పడగా టిడిపి అభ్యర్థి ఆర్ శ్రీనివాసరెడ్డి 4,81,000 ,660 ఓట్లు సాధించగా తొలి ప్రయత్నంలోనే ఒక్క లక్ష 90000 323 భారీ మెజార్టీతో వైఎస్ అవినాష్ రెడ్డి విజయం సొంతం చేసుకున్నారని, అనంతరం ప్రతిపక్ష పార్టీ అభ్యర్థిగానే ప్రభుత్వ పాలనపై ఎప్పటికప్పుడు పోరాడి ప్రజల మద్దతు పొందడం జరిగిందని అదే విధంగా 2019లో రెండవ ప్రయత్నంలో వైకాపా తరపున కడప ఎంపీగా పోటీ చేయగా ఏడు లక్షల 83 వేల 499 ఓట్లు సాధించగా తన ప్రత్యర్థి టిడిపి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డికి నాలుగు లక్షల 733 ఓట్లు లభించడం జరిగిందని దీనితో మూడు లక్షల 80000 666 ఓట్ల రెట్టింపు మెజారిటీతో విజయాన్ని దక్కించు కోవడం జరిగిం దని అయితే గతానికన్నా భిన్నంగా నేడు అధి కార ఉన్నటు వంటి పార్టీకి ప్రతినిధిగా ముఖ్యమంత్రి సొంత జిల్లాకు అటు రాష్ట్ర ప్రభుత్వ నిధులను అటు కేంద్ర ప్రభుత్వ నిధులను అధిక మొత్తంలో రాబట్టడంలో సఫలీకతుడై ప్రజా సమస్యల పరిష్కారం పట్ల మరింత బాధ్యతగా వ్యవహరించి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవడం జరిగిందని వీటన్నిటిని పరిగణములోకి తీసుకుంటే రానున్న ఎన్నికలలో హ్యాట్రిక్ విజయానికి ఎటువంటి సందేహం లేదని గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు

# ముస్లింల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం పెద్దపీట

## ఆత్మీయత సహృద్భాల పరస్పర ధోరణికి..

## విశాల ఆలోచనల దృక్పధానికి నిదర్శనం ఇఫ్తార్

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి





రాయచోటి,మేజర్ న్యూస్: ముస్లింల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసింది ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం రాయచోటి పట్టణంలోని మండీల వద్ద మండీ యజమాని సయ్యద్ యహియా బాష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులోనూ, నజీరియా మసీదు వద్ద ఏర్పాటు చేసిన గంజి పంపిణీలోనూ ముఖ్య అతిధిగా శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ముస్లిం మత పెద్దపెద్దలు, సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ పుణ్యకార్యమన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేవుడు దయ, అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. పేదవాడి ఆకలి విలువ తెలుసుకోవడమే రోజా ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా అన్నమయ్య జిల్లా నిలవాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, ఆసీఫ్ అలీ ఖాన్, షబ్బీర్,సాదక్ అలీ,రియాజ్, ఎస్ పి ఎస్ రిజ్వాన్,రౌనక్, పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, పట్టణ జె సి ఎస్ కన్వీనర్ నవరంగ్ నిస్సార్,ఇర్ఫాన్, గౌస్ ఖాన్, మండీ మహబూబ్ బాష,జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి జబీవుల్లా, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్,సుగవాసి శ్యామ్, జానం రవీంద్ర యాదవ్,అన్నా సలీం, యువజన విభాగపు పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్,బిసి సెల్ విజయ భాస్కర్,గాజుల అష్రఫ్,మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి,కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ,ఫైరోజ్, తదితరులు పాల్గొన్నారు

# భర్త చేతిలో భార్య హాతం





లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్: కట్టుకున్న భర్తే భార్య పాలిట కాల యముడు అయ్యాడు లక్కిరెడ్డిపల్లి మండలం కుర్నూతుల గ్రామం బొమ్మెపల్లి బొమ్మేపల్లి యోగానంద రెడ్డి (45) భార్య రమణమ్మను (32) అనుమానంతో గొంతుకు చున్నీతో బిగించి హత్య చేసిన పోలీస్ స్టేషన్లో యోగానంద రెడ్డి లొంగిపోయిన ఘటన ఆదివారం తెల్లవారుజామున మృతి చెందిన మృతురాలు రమణమ్మ యోగానంద రెడ్డికి రెండో భార్య మృతి చెందింది. వున్నది గత కొంతకాలంగా యోగానంద రెడ్డి భార్యపై అనుమానం పెంచుకున్న బొమ్మేపల్లి యోగానంద రెడ్డి భార్య రమణమ్మతో తరచు గొడవ పడుతూ ఉండేవాడని బంధువులు, సిఐ మరియు ఎస్ఐలు జీవన్ గంగనాథ్ బాబు విష్ణువర్ధన్ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు అనంతరం భౌతిక గాయాన్ని పోస్ట్మార్టం కార్యక్రమం తర్వాత బంధువులకు అప్పగిస్తా మన్నారు హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్ హెడ్ కానిస్టేబుల్ గోపి నాయక్ సంఘటనా పరిశీలించారు

## క్రైస్తవులచే ఎమ్మెల్యే కొరముట్లకు సన్మానం



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలోని లూథరన్ దేవాలయం నందు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులకు ఐదోసారి ఎమ్మెల్యే టికెట్ రావడంతో క్రైస్తవ సంఘం నాయకులు పాలెం భాను, ప్రభాకర్, సాల్మన్, ప్రకాష్, సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ తాను ప్రజాప్రతినిధిగా ఎన్నికైనప్పటినుండి క్రైస్తవులు చూపిస్తున్న అభిమానం మరువా రానిదని వారి సమస్యల పట్ల ముందు ఉండి పరిష్కరిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ సుకుమార్ రెడ్డి, పాస్టర్ చంద్ర, దార్ల సుందర బాబు, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ, ఎమ్మెల్యేని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం

### వైఎస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని, రైల్వే కోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులను విజయవంతంగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని రైల్వే కోడూరు వైసిపి సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఫోన్ ద్వారా మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని రైల్వే కోడూరు మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజ రెడ్డి అన్నారు. ముఖ్యంగా ఎంపీని, ఎమ్మెల్యేని వారి స్థానాలలో నియమించడం పట్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు, రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల అభివృద్ధి పథంలో నడిపించామని ఆయన అన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో అందరికీ చక్కటి పథకాలు అమలు అవుతున్నాయని ఆయన అన్నారు. రానున్న రెండు రోజుల్లో రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలలో పూర్తిస్థాయిలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన అన్నారు.

## దేవిరెడ్డి శివశంకర్ రెడ్డితో గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుదీకర్ రెడ్డి



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి శివశంకర్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో పులివెందుల వైకాపా నాయకులు గ్రూప్ అఫ్ టెంపుల్ చైర్మన్ సుదీకర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వివరాలకు వెళితే ఒక హత్య కేసు కు సంబంధించి ఇటీవల బెయిల్ పై దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి విడుదల విషయాన్ని తెలుసుకున్నటువంటి పులివెందుల వైకాపా నాయకులు మరియు సుధీకర్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శించి పలు విషయాలు వారితో ముచ్చటించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుంటూ దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి కూడా మరింత ఆత్మీయతతో అందరినీ హక్కును చేర్చుకొని వివిధ విషయాలపై వారితో ముచ్చటించారు. దేవుడు ఆశీస్సులతో అందరి అభిమానాలతో అభియోగాల పై నుండి త్వరితగతిన విముక్తి పొంది నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షాజహాన్ బాషాకు ప్రజాదరణ వైకాపాకు మింగుడుపడడం లేదు

- టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్



మదనపల్లె, మేజర్‌న్యూస్: షాజహాన్ బాషాను మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించగానే స్థానిక వైసిపి నాయకులు ఓటమి భయంతో లేనిపోని విమర్శలు చేసి అభాసుపాలయ్యారని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేష్ విమర్శలు గుప్పించారు. ఆదివారం నిమ్మనపల్లె సర్కిల్ వద్ద తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మదనపల్లె వైసిపి నాయకులపై మండిపడ్డారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిది దృతరాష్ట్ర కౌగిలి అంటూ ఎద్దేవా చేశారు. పీలేరు నియోజకవర్గంలో నాటి మైనారిటీ నేత మొగల్ సైఫూల్లా ఖాన్‌ను అణచివేసి పైకి వచ్చిన సంగతి ప్రతి ముస్లిం మైనారిటీ తెలుసుకోవాలని సూచించారు. పెద్దిరెడ్డి కంటే ముందే నారాయణ రెడ్డి ఎమ్మెల్యేగా వున్న సమయంలో ముస్లిం మైనారిటీకి మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఇచ్చిన చరిత్ర గుర్తు చేశారు. ముజీబ్ హుసేన్‌ను వైస్ చైర్మన్ కాలేదా అని సూటిగా బదులిచ్చారు. నాడు హార్సిలీహిల్స్‌కు వచ్చిన గులాం నబీ ఆజాద్‌కు మదనపల్లెలో ముస్లిం మైనారిటీలు అధికంగా వున్నారని వివరించి పిసిసి అధ్యక్షులుగా ఉన్నా రాజశేఖరరెడ్డి మాట కూడా కాదని షాజహాన్ బాషాకు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేసిన విషయాన్ని ఆయన వెల్లడించారు. ముస్లిం మైనారిటీలకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపి మిథున్ రెడ్డి చేసింది శూన్యమన్నారు. పెద్దిరెడ్డి కబంధహస్తాల కింద నలిగి రాజకీయ భవిష్యత్తు లేకుండా పోయిన వారు చాలామంది ఉన్నారన్నారు. మదనపల్లెలో వక్ఫ్ బోర్డుకు చెందిన ఆస్తులు కాపాడటంలో షాజహాన్ బాష కీలక పాత్ర పోషించడాని వివరించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా షాజహాన్ బాషాపైన విమర్శలు సహించమని,అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో రాటకొండ మధు బాబు,అన్వర్ బాషా,రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బిసిఆర్ కు టికెట్ ఇవ్వకుంటే రాజీనామా చేస్తాం

### మండల తెలుగుదేశం పార్టీ యువత



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : టిడిపి నాయకులు బీసీఆర్‌కు టికెట్ ఇవ్వకపోతే టిడిపికి రాజీనామా చేస్తామని తెలుగు యువత నాయకులు హెచ్చరించారు. ఆదివారం సిద్ధవటం మండలం మాధవరం లో ఆదివారం తెలుగు యువత పుత్త సుధీర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అసెంబ్లీ టికెట్ పై రాష్ట్ర అధినాయకత్వం దోబూచులాట తగదని ,పార్టీ కోసం కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడుతూ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో బూతు స్థాయి నుండి పార్టీ పట్టిష్టం కోసం కృషి చేసి కార్యకర్తలకు అండగా నిలబడి అధికార వైసిపి పార్టీ వైఫల్యాలు ఎండ కడుతు తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవ కోసం కృషి చేసిన బత్యాల కు టికెట్ కేటాయించాలని, లేనిపక్షంలో సిద్ధవటం మండల వ్యాప్తంగా రాజీనామాలు చేస్తామని తెలియజేశారు .గత ఎన్నికల్లో ఓటమి చెందిన నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ సభలు సమావేశాలు, ఇదేమి ఖర్మ రాష్ట్రానికి, బాదుడే బాదుడు భవిష్యత్తు గ్యారెంటీ, ఇసుక ధరల పెంపుపై, విద్యుత్ పెనుబారంపై ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతు నిరసన కార్యక్రమాలు చేశారని, ఇలాంటి వ్యక్తికి టికెట్ ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని, వెంటనే అధిష్టానవర్గం పరిశీలించి టికెట్ కేటాయించాలని లేనిపక్షంలో మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని తెలుగు యువత అధ్యక్షులు పుత్త సుధీర్, శివానంద, ఐ టి డిపి ఉపాధ్యక్షులు మునయ్య, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ చంగయ్య నియోజకవర్గ కార్యదర్శి రామచంద్రయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాణాల హరి ప్రసాద్, మామిళ్ళ వెంకటేష్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్ రైతు శోకాధికారి నాగేంద్ర తదితర మండల తెలుగు యువత కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేము సిద్ధం, మా బూత్ సిద్ధం

### హాజరైన ఎమ్మెల్సీ, ప్రభుత్వ సలహాదారులు



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : బద్వేల్ నియోజకవర్గం పరిధిలోని పోరుమామిళ్ల మండలానికి సంబంధించిన 43 బూత్ లకు కలిపి రంగసముద్రం పంచాయతీ పరిధిలో ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన మేము సిద్ధం, మా బూత్ సిద్ధం!! బూత్ కోర్ కమిటీ సభ్యులు యొక్క పాత్ర మరియు బాధ్యతల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, పిఆర్ అండ్ ఆర్‌డి ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ఈ ప్రభుత్వంలో ఏదో ఒక రూపంలో మేలు జరిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణ రెడ్డి , నియోజకవర్గ యువ నాయకులు ఆదిత్య రెడ్డి , జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి , మండల జేసీసీ కన్వీనర్ రమణారెడ్డి, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి

### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న చేసిన అభివృద్ధిని చూసి రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి లు అన్నారు ఆదివారం నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండలం గమ్మర్ నంద్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు గ్రామంలో మొదట గ్రామస్తులు పూల మాలలతో ఘన స్వాగతం పలికారు అనంతరం వారి ఇరువురు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు జగనన్న ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి ని ప్రజలకు తెలియజేస్తూ రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే మరింత రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వారు ఓటర్లను అభ్యర్థించారు అలాగే ఆయన చేసిన సేవలను గుర్తుపెట్టుకొని రెండోసారి ఎమ్మెల్యేగా నాకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఓటర్లను కోరారు అలాగే ప్రతి ఒక్కరూ ఎంపీ అభ్యర్థి అయిన వైఎస్ అవినాష్ రెడ్డికి ఎంపీగా ఓట్లు వేయాలని ఎమ్మెల్యేగా నాకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని ఓటర్లను ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థించారు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు రెండు బొట్లు వేసి మరోసారి జగనన్న ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తెలిపారు జగనన్న పాదయాత్రలో ఇచ్చిన నవరత్నాలను ప్రతి ఒక్కటి నెరవేర్చి ప్రజలకు దగ్గర అయ్యారని ఆ నవరత్నాలలో భాగంగా పేద బడుగు బలహీన వర్గాల వారికి అందర్నీ సమానంగా చూసి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో బడి గింజల చంద్రమౌళి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ మైనారిటీ విభాగం ఉపాధ్యక్షులుగా జాహిద్ అలి



రాజంపేట, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సీపీ మైనారిటీ విభాగం ఉపాధ్యక్షులుగా జాహిద్ అలి నియామకం. ఈ సందర్భంగా జాహిద్ అలి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మరియు సహకరించిన తమ గురువు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మొదటి పేజీ తరువాయి

# నువ్వా,నేనా?





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: ఒకవైపు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఐదవ సారి పోటీ చేస్తున్న గడికోట శ్రీకాంత్ రెడ్డి, మరోవైపు టిడిపి తరఫున తొలిసారిగా పోటీ చేస్తున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. అయితే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి టిడిపి తరఫున తొలిసారి పోటీ చేస్తున్నా ,సుదీర్ఘ రాజకీయ అనుభవం గల కుటుంబం నుండి రావడంతో ఆయన వైసీపీకి దీటుగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇక రాయచోటికి జిల్లా కేంద్రం చేయడంలో సక్సెస్ అయ్యి ఐదోసారి పోటీ చేసేందుకు సిద్ధమైన గడికోట శ్రీకాంత్ రెడ్డి కి కూడా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నవారే. మరి ఇలాంటి ఇద్దరు అభ్యర్థులు రాయచోటి అసెంబ్లీ పరిధిలో వచ్చే ఎన్నికలకు దిగడంతో రాయచోటిలో ప్రస్తుతం వేసవికి మించి రాజకీయ వేడి కనిపిస్తోంది. ఒకవైపు జగన్ చరిష్మా, సంక్షేమ పథకాలు, జిల్లా కేంద్రం అంశం, బలంగా ఉన్న వైఎస్ఆర్సిపి క్యాడర్ తో విజయం తమదేనని శ్రీకాంత్ రెడ్డి దీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రజల్లో తన పట్ల ఉన్న నమ్మకం, టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి పొత్తు కలిసి వస్తుందని, అలాగే వివిధ వర్గాలకు తాను చేసిన సహాయమే తనను గెలిపిస్తుందని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దీమా వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరూ ప్రచారంలో దూసుకుపోతూ అన్ని వర్గాలను, అన్ని కులాలను, మతాలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. మరి రాయచోటి నియోజకవర్గ ప్రజల మనసుల్లో ఏముందో తెలియదు గానీ ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తూ జోరుగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. మరి రాయచోటిలో ప్రజలు ఎవరి వైపు ఉన్నారో తెలియాలంటే మరికొన్ని నెలలు ఆగాల్సిందే.

### మైనార్టీలు ఎవరి వైపు?

రాయచోటి నియోజకవర్గం లో మైనార్టీలు గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపుతారు. గడచిన చాలా ఎన్నికల్లో వారు వైఎస్ఆర్ సీపీకి మద్దతుగా నిలిచి విజయం సాధించేందుకు భారీగానే మద్దతిచ్చారు. అయితే ఈసారి ఎన్నికల్లో మరి ఆ మైనార్టీలు ఎవరికి మద్దతు ఇస్తారో అంతుచిక్కడం లేదనీ, వైఎస్ఆర్సిపి తో పాటు టిడిపి కి కూడా భారీగా మైనార్టీలు ప్రచారం నిర్వహిస్తుండడంతో, మరి దాదాపు 70 వేలకు పైగా ఉన్న మైనార్టీలు ఎటువైపు మొగ్గుతారో వారిదే విజయం అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వ్యక్తిగతంగా మైనార్టీలలో గడికోట, మండిపల్లికి మంచి పేరు ఉండడంతో ఎలక్షన్ అయ్యేవరకు మైనార్టీలు ఎవరు వైపు మొగ్గు చూపారో ఎవరికీ అంతు పట్టని రహస్యంగా నిలిచిపోయే అవకాశం ఉందని పలువురు తెలియజేస్తున్నారు. మరి మైనార్టీలను ఎవరు ప్రసన్నం చేసుకొని తమ దారికి తెచ్చుకుని ఓట్లుగా మలుచుకుంటారో వేచి చూడాలి.

### కలిసొచ్చే అంశాలు ఏమిటో?

వైఎస్ఆర్సిపి అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి కి ఈసారి ఎన్నికల్లో జిల్లా కేంద్రం అంశం కలిసి వచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మూడు పార్టీల పొత్తు తో పాటు గతంలో టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేసిన కొన్ని కార్యక్రమాలు, పోరాటాలు టిడిపి అభ్యర్థి కలిసి వచ్చే అవకాశం ఉందనీ మరి కొందరు తెలియజేస్తున్నారు. మొత్తానికి వరుసగా నాలుగు సార్లు విజయం సాధించి ఐదవ సారి రంగంలో తిరుగుతున్న గడికోటను ఎదుర్కొనేందుకు ఉమ్మడి అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి గట్టిగానే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. మరి జనం నాడి నీ ఎవరు పట్టుకుంటారో, ఎవరు ప్రజల మనసులు గెలుచుకొని జిల్లా కేంద్రంపై పట్టు సాధిస్తారో వేచి చూడాలి. ఏది ఏమైనా అన్నమయ్య జిల్లా కేంద్రంలో ఈసారి ఎన్నికలు మాత్రం రసవత్తరంగా మారే అవకాశం మెండుగా ఉందనీ చర్చించుకుంటున్నారు.

# ఎన్ని పార్టీలు ఏకమైన తిరుగులేని మెజారిటీతో వైసిపి గెలుపు తథ్యం

ప్రతిపక్షాలన్నీ ఈర్షపడేలా2024 లో సీఎం జగన్ పాలన సాగిస్తాడు

ప్రతిపక్షాల కుట్రలో షర్మిల భాగస్వామి అవుతున్నారు

సింహం సింగిల్గానే అధికారాన్ని చేజిక్కించుకుంటుంది

మున్సిపల్ చైర్మన్, సివిల్ సప్లై డైరెక్టర్



పులివెందుల మేజర్న్యూస్: ఎన్ని పార్టీలు ఏకమైనా తిరుగులేని మెజారిటీతో వైసిపి గెలుపు తథ్యమని ప్రతిపక్ష పార్టీలు అన్ని ఈర్షపడేలా 2024లో రెండవసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగించే విధంగా సింహం సింగిల్గానే వస్తుందని, ప్రతిపక్షాలు జగన్మోహన్ రెడ్డిని నిలువరించేందుకు ప్రతిపక్షాల కుట్రలో వైయస్ షర్మిల భాగస్వాములు అవుతున్నారని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా వారు మాట్లాడుతూ ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి బిజెపి జనసేన ఇంకా ఎన్ని పార్టీలు కలసి వచ్చిన జగన్మోహన్ రెడ్డి భయపడే ప్రసక్తే లేదు అని రాష్ట్ర ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి వెన్నంటి ఉన్నారని, ప్రజా సంక్షేమాన్ని ఆశిస్తూ ఆయన ప్రవేశపెట్టి అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలే జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేస్తాయని రాష్ట్రంలో అటు సంక్షేమాన్ని ఇటు అభివృద్ధిని సమపాలనలో నడిపించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దే నని, కొంతమంది టిడిపి నాయకులు అవగాహన లేకుండా జరిగిన అభివృద్ధి పనులను చూడకుండా విడ్డూరంగా మాట్లాడడం మంచిది కాదు అని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పులివెందుల ప్రాంతానికి కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులను ప్రజలకు అందించినటువంటి ఘనత ఆయనకే దక్కుతుందని, గతంలో తెలుగుదేశం పార్టీ భారతీయ జనతా పార్టీ 2014లో అధికారంలోకి వచ్చి కనీసం విభజన చట్టంలో అనేక అంశాలను పేర్కొన్నప్పటికీ వాటిని సాధించడంలో తెలుగుదేశం జనసేన పార్టీ విఫలం అయ్యాయని, 2019 ఎన్నికలకు ముందు అనేక సందర్భాలుగా విమర్శించుకుని నాన్న బూతులు తిట్టుకున్నటువంటి ఈ పార్టీలు నేడు మిత్ర పక్షాలుగా ప్రజలను ఓట్లను అభ్యర్థించడం ఏ మేరకు సబబు అని వీటన్నిటిని ప్రజలు గమనిస్తున్నారని, టిడిపి జనసేన బిజెపి ప్రతిపక్షాలు పండుతున్నటువంటి పన్నాగంలో వైయస్ షర్మిల భాగస్వామిగా అయ్యి జగన్మోహన్ రెడ్డిని ఇబ్బంది పెట్టేందుకు వారికి సహకరిస్తున్నారని వైయస్ కుటుంబీకులు మొత్తం జగన్మోహన్ రెడ్డి వెంటనే ఉన్నారని వైయస్సార్ ఆశయాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారసుడుగా ప్రజలు బ్రహ్మరథం పట్టడం జరుగుతుందని, రాబోవు ఎన్నికలలో మరోసారి వైకాపా పార్టీకి పట్టం కట్టేందుకు ప్రతిపక్షాలను భూస్థాపితం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వాటికి సమయము కూడా ఆసన్నం అయినదని అంతవరకు ప్రతిపక్షాలు ఊహ దానాలతో కలలు కనడమే తప్ప వారు సాధించేదంటూ ఏమీ ఉండదని వారుధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

## నరేన్ రామాంజనేయులు రెడ్డి



చెన్నూరు మేజర్న్యూస్:వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేయుచున్న ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైసీపీ కమలాపురం శాసనసభ అభ్యర్థి పి.రవీంద్రనాథ్ రెడ్డి తనయులు పి.నరేన్ రామాంజనేయులు రెడ్డి ప్రజలను కోరారు.ఆదివారం మండలంలోని ముండ్లపల్లె,రాచినాయపల్లె గ్రామపంచాయతీలో తన తండ్రి పి.రవీంద్రనాథ్ రెడ్డి,ఎంపి అవినాష్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ కులాలకు మతాలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల అందాలంటే ఒక్క జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమవుతుందని కాబట్టి అందరూ ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మరో సారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి,టిటిడి బోర్డు మెంబర్ మాసీమ బాబు, సర్పంచ్ లు అల్లాడు పాండు రంగారెడ్డి,సొంట్టం నారాయణరెడ్డి,తుంగ చంద్రశేఖర్ యాదవ్,రమణారెడ్డి, హరి,మాజీ సర్పంచ్ లావణ్య, శివారెడ్డి,బాబు రెడ్డి,శివారెడ్డి, జిలాని భాష,జనార్దన్ రెడ్డి, కిషోర్,రమేష్ రెడ్డి,నరసుబ్బారెడ్డి, మధుసూదన్ రెడ్డి,ఎంపీపీ సురేష్ యాదవ్, జి.ఎన్.భాస్కర్ రెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీ లక్ష్మి,పి.ప్రదీప్ రెడ్డి,టిఎన్ మహేష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనానియమావళి పటిష్టంగా అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి

సాయంత్రం నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో పటిష్టంగా అమలు పరచడంలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఆదివారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ హాజరై జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లోను మరియు 48 గంటల్లో ప్రైవేటు వ్యక్తుల స్థలాల్లోనూ అనుమతి లేకుండా ఉన్న రాజకీయ ప్రకటనలను తొలగించాల్సి ఉందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఈ నియమ నిబంధనలను పటిష్టంగా అమలు పర్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సి-విజిల్లో అందే ఫిర్యాదులపై 100 నిమిషాల్లోపు, ఎన్నికల సంఘం నుండి అందే ఫిర్యాదులపై అదే రోజున చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల కోసం అన్ని విధాలా సంసిద్ధత ఎంతో కీలకమైనదన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ - ఎంసిసి) అమలుపై అందరు ఎన్నికల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఎంసిసి, ఎఫ్.ఎస్.టీ టీమ్ లు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు, ఫోటోలను, ఇతర క్యాలెండర్లు, జెండాలను, బస్టాండ్, రైల్వే స్టేషన్లలో, రోడ్డు కిరువైపులా, మీటింగ్ ప్రాంతాల్లో అన్ని హోర్డింగులను తక్షణమే తొలగించేలా రిటర్నింగ్ అధికారులు సంబంధిత ఏఆర్వోలు, ఎంపిడిఓలతో మాట్లాడాలని, అన్నింటినీ తక్షణమే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్.ఎస్.టీ టీమ్ లు క్షేత్రస్థాయిలో పర్యటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమీషన్ సూచనలు తప్పనిసరిగా పాటించి ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణరావు, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చూపు కాంగ్రెస్ వైపు మళ్ళింది

## రాజంపేట పార్లమెంటరీ నాయకుడు గాజుల భాస్కర్



రాయచోటి, మేజర్‌న్యూస్: దక్షిణ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ వరుసగా విజయాలు సాధించిందని అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ దూసుకు పోతుందని రాష్ట్ర ప్రజలు చూపు హస్తం వైపు మళ్ళిందని రాజంపేట పార్లమెం టరీ నాయకులు గాజుల భాస్కర్ అన్నారు.మొన్న ఎన్నికల్లో కర్ణాటకలో విజయం సాధించి అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది మరల తెలంగాణలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తెలంగాణలో కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసినదే అన్నారు. అదేవి ధంగా ఆంధ్ర రాష్ట్రంలో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతు న్నారని ఆయన తెలియజేశారు. గురువారం అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పుంగనూరు నియోజకవర్గం చెందిన షేక్ మోసిన కు పుంగునూరు టౌన్ మహిళా ప్రెసిడెంట్‌గా డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకాష్, రాజంపేట పార్లమెంట్ నాయకులు గాజులు భాస్కర్,పుంగనూరు నియోజ కవర్గ కన్వీనర్ సింగర్ రామకృష్ణారెడ్డి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక పాలన విసుగెత్తిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని కోరుకుంటున్నారు. టిడిపి,వైసిపి పథకాలు ఇందిరమ్మ అభయహస్తం ముందు ఆయన చెప్పారు. రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేంతవరకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్ రఫీ, డిసిసి ఆర్గనైజేషన్ సెక్రెటరీ అమీర్ భాష, జిల్లా కిసాన్ అధ్యక్షులు చెన్నక్రిష్ణ,రాయచోటి పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రెటరీ రాష్ట్ర శ్రీదేవి, రాష్ట్ర మహిళా సెక్రటరీ సైదా, రాయచోటి పట్టణ ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన జడ్పీటిసి



వేంపల్లె, మేజర్‌న్యూస్: మానవత అధ్యక్షుడు చల్లా బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి కోరారు. ఆదివారం వైఎస్ఆర్ సర్కిల్ వద్ద ఉన్న బస్ షెల్టర్ ప్రాంతంలోని చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వేసవి దృష్ట్యా చలివేంద్రం ప్రారంభించడం అభినందనీయమన్నా రు. అలాగే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవ కార్యక్రమాలు ప్రశంసనియమన్నారు. ప్రయాణికులు, చోదకుల కోసం చలివేంద్రాలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. ఈ వైకాపా కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, మానవత వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, ఛైర్మన్ చక్ర పాణి రెడ్డి, సహాయ ఛైర్మన్ రవిశంకర్ గౌడ్, డైరెక్టర్ డాక్టర్ రాజారాం, ఓబుల్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, ఎంపిటిసి భారతీ, కోశాధికారి శ్రావణ్ కుమార్, డాక్టర్ అరుణ్, గోపి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ హైస్కూల్ కు రూ. 50 వేలు వితరణ

వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక తల్లిశెట్టి సుబ్రమణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన పూర్వ విద్యార్థి డాక్టర్ సింగం రామలింగారెడ్డి రూ. 50 వేలు వితరణ చేసినట్లు హెచ్ఎం శివమునెమ్మ తెలిపారు. ఆయన ఆ పాఠశాల పేరుమీద ఏపిజీబి బ్యాంక్ లో ఫిక్సెడ్ డిపాజిట్ చేసిన పత్రాన్ని హెచ్ఎంకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1959-60 విద్య సంవత్సరంలో పదోతరగతి చదివారన్నారు. ప్రస్తుతం ప్రొద్దుటూరు పట్టణంలో ప్రముఖ వైద్యునిగా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే తన కుమారుడు సింగం భాస్కర్ రెడ్డి కార్డియాలిజీ వైద్యులుగా పనిచేస్తున్నారన్నారు. ప్రతి ఏడాది వచ్చేటువంటి వడ్డీ మొత్తాన్ని ఫిబ్రవరి 3న జరిగే పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి వాడుకోగలరన్నారు. పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయుల బృందం రామలిం గారెడ్డిని అభినందించారు.

# మాజీ ఎమ్మెల్యేగుంటి ప్రసాద్ వారసుడికి రాష్ట్రస్థాయి పదవిపై హర్షం



చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం గుంటి శ్రీరాములు మొదలుకొని గుండి వెంకటేశ్వర ప్రసాద్ కోడూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేలుగా అనేక రకాల సేవలు ప్రజలకు అందించారు అలాంటి కుటుంబాలకు తమ అండగా ఉంటామని వైఎస్ఆర్సిపి పార్టీ భరోసా ఇవ్వడం జరిగింది ఆ కుటుంబానికి సంబంధించిన వ్యక్తికి ఎంపీ మిధున్ రెడ్డి ప్రత్యేకంగా గుర్తింపు ఇవ్వాలి ఆలోచించి రాష్ట్రస్థాయి పదవి కట్టబెట్టడంతో సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు గుంటి వేద వ్యాస్ మాట్లాడుతూటి సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్గా నియమితులు కావడం ఆనందం వ్యక్తం చేస్తూ తనకు ఈ పదవి రావడానికి కారకులై ఎంపీమిథున్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఎంపీ ఆదేశాల మేరకు చిట్వేలి మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి తన సాయి శక్తు లా కృషి చేస్తానని ఆయన తెలియజేయడం జరిగింది తన కుటుంబంలో తన తాత తన నానా చేసిన సేవలు ప్రజలకు గుర్తుండిపోయే విధంగా ఉన్నాయి ముఖ్యంగ మండలంలో రోడ్ల అభివృద్ధి విషయంలో మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పురోగతిలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ చిట్వేలికి రావడానికి తన తండ్రి గారు చేసిన కృషి వల్ల చిట్వేలి మండల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంది చిట్వేలి మండలంలో తన స్నేహితులను యువతను పార్టీ నాయకులను తో కలిసి మండలంలో పార్టీ బలోపేతాని కృషిచేయడమే కాకుండా తిరిగి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఎంపీ మిధున్ రెడ్డి విజయాని కృషి చేస్తానని కి ఆయన తెలియజేయడం జరిగింది చిట్వేలి మండలంలోని యువత గుంటి వేదవ్యాసకు పదవి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు

# వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం జిల్లా జనరల్ సెక్రటరీగా దాసరి మధుసూదన్ రెడ్డి



గాలివీడు మేజర్‌న్యూస్ : వైఎస్సార్ సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ వాణిజ్య విభాగ జిల్లా కమిటీని అధి ష్టానం నియమించింది.ఇందులో భాగంగా వైఎస్సార్ సీపీ అన్నమయ్య జిల్లా వాణిజ్య విభాగ జనరల్ సెక్రటరీగా గాలివీడు మండలం గోరాన్ చెరువు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ యువ నాయకులు దాసరి మధు సూదన్ రెడ్డిని ప్రకటించారు. మధుసూదన్ రెడ్డి వైస్సార్సీపీ ఆవిర్భావం నుండి పార్టీ లో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. .వీరి విశేష సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం అతనికి వాణిజ్య విభాగ నూతన కమిటీలో జిల్లా జనరల్ సెక్రెటరీ గా నియమించింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన పదవికి న్యాయం చేయడంతో పాటు భవిష్యత్తులో వైస్సా ర్సీపీ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డి,ఎంపి అభ్యర్థి మిథున్ రెడ్డి ల గెలుపుకు కృషి చేస్తానని, అలాగే తన ఎన్నికకు సహకరించిన పార్టీ అనుబంధ విభాగాల కో ఆర్డినేటర్ లకు, రాజంపేట పార్లమెంట్ సభ్యుడు మిథున్ రెడ్డి ,అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు మరియు రాయచోటి నియోజక వర్గ శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డిలకు, రాష్ట్ర డిఓపి జల్లా సుదర్శన్ రెడ్డి , మండల వైస్సార్సీపీ కన్వీనర్, వైస్ ఎంపిపి యధుభూషణ్ రెడ్డీ, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్య క్షుడు అవుల నాగభూషణ్ రెడ్డి ,మండల వైకాపా మైనార్టీ నాయకులు, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్ మొహిద్దీన్(ఎస్ కే) ల కు, మండల వైసిపి ముఖ్యనాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్డీఏ సభకు భారీగా తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : రాజంపేట నియోజకవర్గ టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు నేతృత్వంలో ఆదివారం చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడి భారీ బహిరంగ సభకు తెలుగు తమ్ముళ్లు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సభ్యులు చలమయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపడానికి పెద్దన్న పాత్రలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఎన్డీఏ భాగస్వామ్యంలో కలయిక ఎంతో శుభ పరిమాణం అని, నేడు జరగబోయే సభలో ప్రధానమంత్రి మోడీ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుచంద్రబాబు నాయుడు, రాష్ట్ర అభివృద్ధి కోసం అరాచక పాలన అంతం కావడానికి ఏకమయ్యారని తెలియజేశారు. యువనేత దారపునేని రాజనాయుడు మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమలయ్యాక రాష్ట్రంలో ప్రజలు సంతోషపడుతున్నారని, వైకాపా దౌర్జన్యాలు మితిమీరి పోయాయని, రాబోయే శాసనసభ ఎలక్షన్ లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధిస్తుందని,వైకాపా నేతలు ఇంటికి పరిమితం అయ్యే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎంపీపీ ప్రతినిధి లక్ష్మీనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్ ,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మోదుగుల నరసింహులు, తదితరులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# వైసిపి, టిడిపి పథకాల కన్న-ఇందిరమ్మ అభయ హస్తం మిన్న

## డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్



చిన్నమండెం, మేజర్ న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనలో నిత్య వసర సరుకులు, పెట్రోల్, డీజిల్, విద్యుత్ బిల్లులు, ఆర్టీసీ చార్జీలు, వంటగ్యాస్ ధరలు పెరిగి సామాన్య ప్రజలు బతకాలంటే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో జాతీయ కాంగ్రెస్ పార్టీ పేదలకు, మహిళల కోసం ఇంది రమ్మ అభయం పథకం తీసుకురావడం మహిళల జరిగిందని, ఇది మహిళలకు బంగారు వరమని, అదృష్టమని డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన చిన్న మండెంలోని పరిధి లోని అరబ్ వీధిలో పలు మహిళలతో కలిసిఇందిరమ్మ అభయం పథకం గురించి వివరించి వారి ఓటర్ కార్డులను అభయం పథకం యాప్ నందు ఆయనే స్వయానా నమోదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ పథకం ద్వారా ప్రతినిరు పేద కుటుంబానికి నెలనెలా ప్రభుత్వం రూ.5000ఆర్థిక సాయం అందిస్తుం దని ఆయన తెలియజేశారు. ఏడాదికి 60 వేల రూపాయలు. 5 సంవ త్సరా లకు 3,00000 రూపాయల లబ్ది కుటుంబానికి అందుతుందని అన్నారు. నేరుగా మహిళల ఖాతాలోకి డబ్బు జమ అవుతుంది. ఏ పేద కు టుంబం కూ డా ఆర్థిక ఇబ్బందులకు కాంగ్రెస్ పార్టీ ఈ పథకాన్ని ప్రకటించిందన్నారు.

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతిమ సంస్కరణ

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక మునిసిపల్ పరిధిలో శ్రీరామ్ నగర్ వీధిలో నివాసం ఉంటున్న ఉట్టి రఘు (60) అనే వృద్దుడు అనారోగ్యంతో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు ని సంప్రదించగా వెంటనే స్పందించి ఈరోజు ఆదివారం ఉదయం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, సి ఇ ఒ మల్లికార్జున , ట్రేజరార్ భార్గవ్ సాయి, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్,టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా,శ్రీకాంత్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.



# బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



మైదుకూరు మేజర్‌న్యూస్ : కీ.శే.పొట్టిపాట్టి నూర్జహాన్ జ్ఞాపకార్థం వారి కుమారులు నియాజ్, నవీద్‌ల సహకారంతో ఆదరణ సేవా సంస్థ ఆధ్వర్యంలోమైదుకూరు లోని కడప రోడ్డులోని పోలీస్ స్టేషన్ బయట మినరల్ వాటర్ చలివేంద్రంను మైదుకూరు సీఐ మస్తాన్ వలి,ఇన్స్పెక్టర్,ఘనపాటి మద్దిలేటి గార్ల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అందరికి మజ్జిగ పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ మస్తాన్ వలి మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు చేసిన దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, ఇన్‌స్పెక్టర్ ఘనపాటి మద్దిలేటి మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని సామాన్య ప్రజలకు, పాదచారులకు, అందరి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఆదరణ సేవా సంస్థ సభ్యులకు, చలివేంద్రం దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ కమాల్‌ద్దిన్ మాట్లాడుతూ బాటసారుల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇతరుల దాహార్తి తీర్చడం కోసం ఎంతో మంది ప్రవక్తలు ముందుకు వచ్చేవారని అలాంటి చలివేంద్రల వల్ల వచ్చే పుణ్యం అన్ని పుణ్యాలకన్న ఉత్తమమైనది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నకుమార్, డాక్టర్ పి.సి.కమాల్‌ద్దీన్, నియాజ్, నవీద్, నెమలయ్య, మస్తాన్, టోనీ, వంశీ, అబ్దుల్, శివశంకర్, ఉపేంద్ర, సంతోష్ కుమార్, ఫిరోజ్, హమీద్, జాహీద్, సుబ్బు, వంశీ, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# అనాధవృధ్ధులకు అన్నదానం



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని మధర్ థెరిస్సా అనాధ వృద్దాశ్రమంలో వృధ్ధులకు అన్నదానం చేశారు. ఆదివారం నందిమండలం గ్రామానికి చెందిన డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కన్నడ సినీ నటుడు పూనీత్ రాజ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం, పండ్లు-స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దయాన, ఐశ్వర్యశ్రీ, కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్యలు పాల్గొన్నారు.

# నేటి నుండి 10వ తరగతి పరీక్షలు



వీరబల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి నుండి అనగా సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండలంలో 10 ఉన్నత పాఠశాలల నుండి 384 విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎ బి సెంటర్లుగా ఏర్పాటు చేశారు వేసవికాలం కావడంతో పిల్లలకు కావలసిన కావలసిన నిత్యవసరటి సౌకర్యము పరీక్ష రాయడానికి పరీక్షలు రాయడానికి అనుకూలంగా డెస్క్ లను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:15 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యకుమార్ తెలిపారు.

# 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**మండల విద్యాశాఖ అధికారి**



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : సోమవారం జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని మండల విద్యాశాఖ అధికారి ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో 5 పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా, అందులో పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, రాణి వనంలోని ఉన్నత పాఠశాల నందు, సెయింట్ థామస్ ఉన్నత పాఠశాల నందు, మండల పరిధిలోని చిలమకూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సి సెంటర్ గా ప్రకటించి, మండలంలో ఉన్న పరీక్ష కేంద్రాల కంటే అత్యధికంగా ఎక్కువ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో మొత్తంగా పరీక్షలకు 1061 విద్యార్థులు ఉండగా అందులో 818 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉండగా, 243 ప్రైవేట్ అభ్యర్థులు ఉన్నారన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు అరగంట ముందు చేరుకోవాలని, విద్యార్థులు అసౌకర్నికి గురి కాకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థులు పరీక్షలు ఎటువంటి ఒత్తిడి లేకుండా పూర్తి ఏకగ్రతగా పరీక్షలు రాసి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్క పరీక్ష కేంద్రానికి కనీసం 10 మంది ఇన్విజిలేటర్ లు 1 సెట్టింగ్స్ కాను ఏర్పాటు చేశామన్నారు. ఈ సంవత్సరం పరీక్షలను జిల్లా కలెక్టర్, పదవ తరగతి పరీక్ష ప్రత్యేక అధికారి కృష్ణారెడ్డి విద్యాశాఖ అధికారిని అనురాధ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

# జగన్ సుపరిపాలన చూసి ఓట్లు వేయాలి



ఖాజీపేట మేజర్‌న్యూస్: కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం ఖాజీపేట మండల పరిధిలో గల పోలింగ్ బూత్ నెంబర్ 175 కుమ్మరి కొట్టాల గ్రామంలో జెసిఎస్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జెసిఎస్ మైదుకూరు నియోజక ఇంచార్జ్ వేమిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి గడిచిన ఐదు సంవత్సరాలలో జరిగిన సుపరిపాలనను చూసి ఓట్లు వేయమని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ఖాజీపేట జెసిఎస్ ఇన్‌చార్జ్ మోహన్ రెడ్డి, బూతు ప్రెసిడెంట్ రామ సుబ్బారెడ్డి మరియు జిల్లా అధికార ప్రతినిధి మారెళ్ళ రాజశేఖర్ రెడ్డి మైదుకూరు నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ సన్నపల్లె దస్తగిరి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాయుధ బలగాలతో కార్డెన్ సర్చ్



మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ : శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిపి గొడవలు అల్లర్లు జరగకుండా ప్రజల్లో అభద్రతా భావాన్ని తొలగించి సజావుగా ఓటు హక్కును వినియోగించు కోవడానికి అవకాశం కల్పిస్తామని టూ టౌన్ సీఐ యువరాజు, ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. స్థానిక పోలీసు సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలతో కలసి ఆదివారం సాయంత్రం స్థానిక చీకిలగుట్ట, బాలాజీ నగర్, గౌతమి నగర్, శివాజీ నగర్, ఎస్టేట్ లలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. పాత నేరస్తులపై ఆరా తీశారు. అక్రమంగా నాటు సారా అమ్మేవారి వివరాలు సేకరించారు. పాత నేరస్తుల ఇళ్లపై కూడా నిఘా ఉంచి తనిఖీ చేస్తున్నమ్మన్నారు. ఓ వ్యక్తి నుంచి ఐదు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారికి చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్డెన్ సెర్చ్ లో మదనపల్లి టూ టౌన్ ఎస్సై వెంకటసుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# దళితులకు ఉపయోగపడని రిజర్వేషన్ వద్దు



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ నియోజకవర్గానికి దళితులకు ఉపయోగపడని రిజర్వేషన్ మాకు వద్దు అని పూలే అంబెడ్కర్ రాజ్యాధికారి సమితి రాష్ట్ర ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం 2008లో డి లిమిటేషన్ లో భాగంగా తిరుపతిలో జరిగిన సమావేశంలో అప్పటి డి లిమిటేషన్ చైర్మన్ కులదీప్ సింగ్ తో దళిత సంఘాల తరపున పోరాడి సాధించుకున్న ఎస్సీ రిజర్వుడ్ వల్ల బద్వేల్ నియోజకవర్గంలో దళితుల అభివృద్ధి జరగ లేదు అనేది నగ్న సత్యం అన్నారు. రిజర్వేషన్ అయినప్పటి నుండి దళిత ఎమ్మెల్యేలు గా పోటీ చేసి గెలిచిన ఎమ్మెల్యేలకు దళితుల పైన దళిత వాడల పైన, దళిత జాతి పైన చిత్తశుద్ధి లేదన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన దళితులకు ఇళ్ల స్థలాలు, భూ ఆక్రమణలు, స్మశాన ఆక్రమణలు దళితులపై దౌర్జన్యాలు జరుగుతున్న జాతి కోసం పాటుపడిన నాయకుడు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. అసలు బద్వేల్ కు డీలిమిటేషన్ ద్వారా ఎలా ఎస్సీ రిజర్వుడ్ అయింది అనేది కూడా వారికి తెలియదన్నారు. తమ హక్కులను సాధించుకోవడంలో దళితులకు న్యాయం జరగకపోవటంలో రాజ్యాంగ హక్కులను నిర్వీర్యం చేస్తున్న ప్రజా ప్రతినిధులను ఎంచుకోవడంలో దళిత ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. దళితుల అభివృద్ధికి నోచుకోని బద్వేల్ రిజర్వుడ్ స్థానాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు. దళిత గ్రామాలు దళిత ప్రజల అభివృద్ధి కోసం పోరాడి సాధించుకున్న ఎస్సీ రిజర్వుడ్ స్థానం అగ్రకులాల వారికే ఉపయోగకరంగా ఉందే కానీ దళితులకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో దళితులంతా ఆలోచించి అంబేద్కర్ ఇచ్చినటువంటి వజ్రాయుధం లాంటి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన దళిత ప్రజలకు పిలుపునిచ్చారు.

## శెట్టి బాలకృష్ణ యాదవ్‌కు నివాళిలర్పించిన : ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలం టేకురుపేట గ్రామపంచాయతీ పరిధిలోని బాల్ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన శెట్టి బాలకృష్ణ యాదవ్ భౌతిక కాయానికి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఘన నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సి.భాష , జేఏసీ కన్వీనర్ రమణారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ఐడియా ప్రజెంటేషన్ ఈవెంటులో మిట్స్ విద్యార్థుల సత్తా



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ - కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగంలో మూడవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులు విజయవాడలోని కె.ఎల్ యూనివర్సిటీలో జరిగిన ఆవిష్కార్ - స్టూడెంట్ ఇన్నోవేషన్ కాంపిటిషన్ ఫర్ స్టార్ట్ ఆప్ లో ఐడియా ప్రెజెంటేషన్ ఈవెంటులో ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ వెండిటోర్ రీఫైనింగ్ రిటైల్ అను అంశంపై జి.సాంబశివ,ఓ.సాయి బ్లాజీ మరియు ఎన్.సాయి త్రిలోక్ లు ఐడియా ప్రజెంటేషన్ ఈవెంటులో ప్రదర్శించినందుకుగాను జాతీయ స్థాయిలో టాప్ 5వ స్థానంలో నిలిచినట్లు ఆయన అన్నారు.గెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెంట్ డాక్టర్.ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ తదితరులు అభినందనలు తేలియాజేశారు.

## వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామ్ లక్ష్మణ్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా రామ్ లక్ష్మణ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు వైసిపి అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. పులివెందుల మున్సిపాలిటీ 1వ వార్డ్ పెద్దరంగాపురం గ్రామానికి చెందిన రామ్ లక్ష్మణ్ రెడ్డి వైసీపీలో కీలక నాయకుడుగా వ్యవహరిస్తూ వైసీపీ విద్యార్థి విభాగం పులివెందుల నియోజవర్గ అధ్యక్షుడిగా ఉన్నారు. గతంలో 2016 లో జిల్లాలోని ఎన్ఎస్‌యూఐ ఎలక్షన్స్‌లో ఎన్ఎస్‌యూఐ గెలుపునకు కీలక పాత్ర పోషించిన రామ్ లక్ష్మణ్ రెడ్డి ఎన్ఎస్‌యూఐ పులివెందుల నియోజకవర్గ అధ్యక్షుడిగా ప్రస్థానం ప్రారంభించి 2017లో యువతను పెద్ద ఎత్తున ఎన్ఎస్‌యూఐలోకి చేర్పించడం జరిగింది. ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. కొన్ని కారణాల వల్ల పులివెందుల నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ అధ్యక్ష పదవికి జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. 2018 జూలై 8 వ తేదీన కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి సమక్షంలో 300 మంది యువత ఎన్ఎస్‌యూఐ నాయకులతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అప్పటి నుండి ప్రస్తుతం వరకు వైసిపి విద్యార్థి విభాగం అధ్యక్షుడు కొనసాగుతున్న రామ్ లక్ష్మణ్ రెడ్డి సేవలకు గుర్తింపుగా రాష్ట్ర స్థాయిలో పదవి కేటాయించడం పట్ల వైసిపి శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈయన సేవలు రాష్ట్ర వ్యాప్తంగా వినియోగించుకునేందుకు వైసిపి అధిష్టానం రామ్ లక్ష్మణ్ రెడ్డి ని వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియమించడం పట్ల రామ్ లక్ష్మణ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలు నిక్కచ్చిగా నిర్వర్తిస్తానని నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి, వైఎస్ భాస్కర్ రెడ్డికి, వైఎస్. మనోహర్‌రెడ్డికి వైఎస్ మధుసూదన్ రెడ్డికి, దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డికి, వైఎస్ అభిషేక్‌రెడ్డికి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్పకి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌కి సింహాద్రిపురం మండలం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డికి, వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చైతన్యకి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు దత్త సాయి కి,వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డిని వైఎస్ అవినాష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఎన్ని పార్టీలు ఏకమై వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు.

## పుట్టా సుమక్షంలో 50 కుటుంబాలు చేరిక



మైదుకూరు. మేజర్‌న్యూస్ : మైదుకూరు మండలం వనిపెంట గ్రామపంచాయతీ పోతిరెడ్డి పల్లె గ్రామంలోని వైఎస్ఆర్సిపి నాయకులు చాగం రెడ్డి రామచంద్రారెడ్డి, చాగం రెడ్డి ప్రభాకర్ రెడ్డి, చాగం రెడ్డి రామకృష్ణారెడ్డి, చాగం రెడ్డి రామిరెడ్డి, రాఘవరెడ్డి, వీరారెడ్డి ,సుబ్బారెడ్డి, మూలె పెద్ద, పుల్లారెడ్డి, మూలే భయపరెడ్డి ,చంద్రారెడ్డి మూలె, సూరారెడ్డి, మూల మైసూరారెడ్డి, సుబ్బమ్మ, చాగంటి నాగిరెడ్డి వీరితో పాటి వీరి అనుచర వర్గం సుమారు 50 కుటుంబాలు వైయస్సార్సీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జనసేన మరియు బిజెపి ఉమ్మడి అభ్యర్థన పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన మైదుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పందిటి మల్హోత్రా, మైదుకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భీమయ్య, చాపాడు మండలం మాజీ అధ్యక్షుడు ద్వారశాల గురిరెడ్డి, ధనపాల జగన్, చీకిరి వెంకటసుబ్బయ్య, జయభారత్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సుబ్బారెడ్డి, ఏపీ రవీంద్ర, మేకల బాబు, బి.యన్ శ్రీనివాసులు, రమణ, నాగమోహన్, ఇస్మాయిల్ భాష, ఇమామ్ భాష, కటారి నడిపి వీరన్న, సాదక్, పాలమాబు, బంకు ఓబులేసు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి గుండెల్లో పెట్టుకుంటా

**టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.**

**సైకిల్ ఎక్కిన మాజీ ఏపి రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివారెడ్డి, మాజీ ఐటీ వింగ్ రాష్ట్ర జాయింట్ సెకరిట్రీ మల్లికార్జున.**



గాలివీడు, మేజర్‌న్యూస్ : ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గ ప్రజల్ని గుండెల్లో పెట్టుకుంటానని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గాలివీడు మండలం కరిమిరెడ్డి గారి పల్లెలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో వైకాపా నాయకులు ఏపి రెడ్డి సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కసిరెడ్డి వెంకట శివారెడ్డి,మాజీ ఐటీ వింగ్ రాష్ట్ర జాయింట్ సెకరిట్రీ మరియు అన్నమయ్య జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు సి.మల్లికార్జున వారి అనుచర వర్గంతో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ప్రభుత్వంలో ప్రజలు అన్ని రకాలుగా మోసపోయారని, సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ప్రభుత్వ కార్యాలయాలైన పోలీస్ స్టేషన్లు,గ్రామ సచివాలయాలు, రెవెన్యూ కార్యాలయాలను వైకాపా కార్యాలయాలుగా మార్చి వ్యస్థను భ్రష్టు పట్టించిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అరాచకాలకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. సంక్షేమ పథకాలకు పెద్దపీట వేశామని గొప్పలు చెప్పుకునే వైకాపా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, ఉద్యోగులకు రావాల్సిన హక్కులను కాలరాస్తూ, అర్హులైన రైతులకు అందాల్సిన ట్రాన్స్ ఫార్మర్లు అందకుండా మోకాలొడ్డి వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. మండలంలోని వెలిగళ్ళు జలాశయం ప్రధాన కాలువ లైనింగ్ పనులు పూర్తి చేయకుండా అప్పటి గుత్తేదారు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చేతివాటం ప్రదర్శించి కాలువలు గాలికొదిలేయడంతో చివరి ఆయకట్టుకు నీళ్ళందక రైతులు అవస్థలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అరాచక పాలన నుండి ప్రజలు బయట పడాలంటే చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన భాధ్యత మనందరిపైనా ఉందని గుర్తుచేశారు. దశాబ్దాల కాలంగా తన తండ్రి నాగిరెడ్డి,సోదరుడు నారాయణ రెడ్డి శాసనసభ సభ్యులుగా ప్రజలకు సేవలందించిన కుటుంభం నుంచి వచ్చిన తనకు ఒక్క అవకాశం కల్పిస్తే నియోజకవర్గ ప్రజలను గుండెల్లో పెట్టుకుని చేసుకుంటానన్నారు. అనంతరం టీడీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్న కసిరెడ్డి శివారెడ్డి,మల్లికార్జున మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా వైస్సార్సీపీ పార్టీకి సేవలందించిన తమకు న్యాయం చేయకపోగా తమపైనే కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన ఘనత వైసిపి కే దక్కుతుందని ఎద్దేవాచేశారు. బీసీలకు నిజంగా న్యాయం జరిగేది ఒక్క తెలుగుదేశం పార్టీలో మాత్రమేనని గుర్తుకు చేశారు. ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చిన జగన్ సీఎం చేద్దాం



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని గడపగడపకు మన వైఎస్ ఆర్ సీపీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం తుమ్మలపల్లి గ్రామంలో మున్సిపల్ చైర్మన్ మూల హర్షవర్ధన్ రెడ్డి పర్యటించారు. గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ జగనన్న ఇచ్చిన హామీలను పూర్తి చేయడమే కాకుండా అభివృద్ధి పథకంలో నడిపిస్తున్నారని మరొకసారి సీఎం చేస్తే ఇంకా అభివృద్ధిలో ముందుకెళ్తారన్నారు. ఎంపీగా అవినాష్ రెడ్డిని, ఎమ్మెల్యే మూలే సుధీర్ రెడ్డిని, గెలిపించుకోవాలసిన బాధ్యత మనందరిపై ఉందని ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య ప్రతి పేదవాడు అభివృద్ధి చెందాలంటే సి ఇచ్చిన మాట నిలబెట్టుకునే జగన్నా మళ్లీ సీఎం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి సర్పంచ్ నాగరాజు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పక పాటించాలి : కలెక్టర్



కడప, మేజర్‌న్యూస్ : సాధారణ,పార్లమెంట్, 2024 ఎన్నికలను ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించిందేంకు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డ్ మీటింగ్ హాలులో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తోపాటు జేసి గణేష్ కుమార్, నగర కమీషనర్, డిఆర్వో గంగాధర్ గౌడ్, అసిస్టెంట్ కలెక్టర్లు మౌర్య భరద్వాజ్, ప్రత్యూషలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యతతో కూడినవని ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర ఎంతవుందో రాజకీయ పార్టీల నుండి కూడా అంతే సహకారం అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పక పాటించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడం జరిగిందని పార్టీలకు సంబంధించిన గుర్తులు, రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న పర్సన్స్‌కు సంబందించిన ఫోటోలను అన్ని కార్యాలయాలు, ప్రైవేటు, పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా ఎన్నికల నిబంధనల మేరకు తొలగించాలన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ భాధ్యతాయుతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మాస్టర్ ట్రైనర్లు పోలింగ్ అధికారులకు పూర్తి స్థాయిలో శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌గా గుర్తింపబడిన ప్రతి కేంద్రంలో రెండు వెబ్ కామ్స్, మైక్రో అబ్జర్వర్ ను నియమించడం జరిగిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఎన్ని పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలతో పాటు.. ఎన్నికల విధుల నిర్వహణకు ఎలాంటి కొరత లేకుండా సిబ్బందిని సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాలో సవరణలు మార్పులు చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలన నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పటికే డెత్, డూప్లికేట్ ఓటర్లను జాబితా నుండి 100% తొలగించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు అన్ని రకాల ఫారాలకు సంబంధించి తమ దృష్టికి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం సవరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కేవలం సాంకేతిక తప్పిదాల వల్ల ఓటర్ల పేర్లు తప్పుగా ప్రచురితమైన 90 మంది అభ్యర్థనలను ఈఆర్వోలు, ఏఈఆర్వోలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సవరించడం జరిగిందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికా బద్ధంగా చేపడుతున్నామన్నారు. కాగా తుది జాబితా పరంగా జిల్లాలో మొత్తం 1941 పోలింగ్ స్టేషన్లు ఉండగా. అభ్యంతరాలు, అభ్యర్థనలను స్వీకరించి సవరణలు పూర్తి చేయగా ప్రస్తుతం జిల్లాలో పోలింగ్ స్టేషన్ల సంఖ్య 1963కు చేరిందన్నాను. ఈ వివరాలన్నింటినీ ఎన్నికల కమీషన్ కు అందజేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఎన్నికల నోటిఫికేషన్ రావడం జరిగిందని ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, వారి తరపు ఐటి సహాయకులకు ఎన్నికల నిబంధనలకు సంబందించిన అన్ని రకాల అంశాలపై అవగాహన పెంచే శిక్షణా కార్యక్రమాలను కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. తక్షణ చర్యల్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో గుర్తించిన ఫోటోలను, పోస్టర్లను, ఫ్లెక్సీ, బ్యానర్లను 24 గంటల్లో తొలగించడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నేటి నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అన్ని రాజకీయ పార్టీలు, పోటీలోనున్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదన్నారు. సభలు, సమావేశాలు, వాహనాలు అన్ని ముందస్తు అనుమతి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గాలకు చెందిన ఆర్వోలు, డిఐఓ విజయ్ కుమార్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ధనుంజయ, అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో స్వచ్ఛభారత్

### ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు లోని వనిపెంట రోడ్డులో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సురేష్ బాబు వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాంలో చివరి ఏడవ రోజులో భాగంగా" స్వచ్ఛ భారత్ " కార్యక్రమాన్ని మైదుకూరు మున్సిపల్ పరిధిలోని వెంకటాపురం గ్రామం, నిమ్మకాయల గొల్లపల్లె గ్రామం నందు స్వచ్ఛభారత్ కార్యక్రమం విద్యార్థులచే స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుండి అమలవుతున్న ప్రతి కార్యక్రమంలోనూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాటి వల్ల ఎటువంటి రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని మన ఇంటి ముందు ఉన్న ప్రతి చెత్త హానికరాన్ని తెచ్చి పెడతాయని ఇంటిని శుభ్రపరచుకున్నట్టే మన పరిసర ప్రాంతాలను శుభ్రపరుచుకోవాలని తెలపడం జరిగింది. నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ఎస్ఎస్ అనేది చదువులో ఒక భాగంగా పని అనుభవం అంటూ సమాజ సేవలో విద్యార్థులను మరింత ముందుకు తీసుకుపోవడానికి వారిలో జాతీయ నిర్మాణాన్ని దేశభక్తిని సమాజ సేవ నెలకొల్పడానికి అనేక కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులను రేపటి భవిష్యత్ తరానికి తీర్చిదిద్దే విధంగా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తనకు తాను స్వయం సేవకునిగా ఏ పనినైనా చేసుకోగలిగే శక్తి సామర్థ్యాలు తనకు తానే స్వయం సేవకునిగా ముందుకు పోతాడని ఇది చదువులో ఒక భాగమై విద్యార్థి వ్యక్తిత్వాన్ని మంచి గుణాలు అలవర్చుకునే విధంగా తీర్చిదిద్ద పడుతుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల పాటు శిక్షణ పొందిన 50 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక ఏకగ్రీవం

### అధ్యక్ష,కార్యదర్శులుగా వ్రరి సురేష్ కుమార్,నాగరాజులు ఎంపిక



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసీ)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఇందులో భాగంగా యూనియన్ అధ్యక్షుడిగా వ్రరి సురేష్ కుమార్,కార్యదర్శిగా నాగరాజులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మస్తాన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవోలను వెంటనే అమలు చేయాలని,ఔట్ సోర్సింగ్ కార్మికులు, చనిపోయిన కార్మికులకు మట్టిఖర్చులు రూ.25 వేల రూపాయలు, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.75000 వేలు,చనిపోయిన కార్మికుల స్థానాల్లో వారి కుటుంబ సభ్యు లకి ఉద్యోగం కల్పించడం,కార్మికులకు రావాల్సిన బెనిఫి ట్స్ అన్ని తప్పనిసరిగా ఇవ్వాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం వ్రరి సురేష్ కుమార్ మాట్లాడుతూ మదనపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కార్మికులు పడుతున్న ఇబ్బందులను వెంటనే మున్సిపల్ కమిషనర్ పరిష్కరించాలన్నారు. ఇబ్బందికర పరిస్థితుల్లో పనిచేస్తున్న కార్మికులకి డ్రైనేజీ క్లీన్ చేయడానికి పనిముట్లు,గ్లౌజులు అందజేయాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని కార్మికులకి మధ్యాహ్నం మజ్జిగ ప్యాకెట్లు,గ్లూకోస్ కార్మికులకు ఇచ్చి ఎండకి,వడదెబ్బ బారిన పడకున్నా కార్మికులని కాపాడాలని మున్సిపల్ కమిషనరుని కోరారు. ఈ కార్యక్రమంలో పృధ్వీరాజ్,మధు,వాసు,భాగ్యలక్ష్మి,వెంకటరత్నమ్మ,ఉమారాణి,సతీష్, ఓబులేష్, కమిటీ సభ్యులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత సత్సంగం- శ్రీరామ నామ జపధ్యానం కార్యక్రమం



సింహాద్రిపురం. మేజర్‌న్యూస్: సింహాద్రిపురం గ్రామంలో నూతనంగా కొలువైన శ్రీ వెంకటేశ్వర ఆలయం నందు ఆదివారం భవద్గీత సత్సంగం మరియు శ్రీరామ నామ జపధ్యానం విద్యార్థులకు క్రమశిక్షణ ఏ విధంగా అలవడుతుందని రామనామ జప ధ్యానం వలన ఆరోగ్యం, ఆనందం గురించి శ్రీ హనుమంత్ రెడ్డి శ్రీ సత్య సాయి యూనివర్సిటీ హ్యూమన్ ఎక్సలెన్సు, యోగ కోఆర్డినేటర్ బావ వ్యక్తీకరణ, పర్సనాలిటీ డెవలప్మెంట్, భగవద్గీత లోని అంశాలను, వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మవరం నుంచి గుర్రం వేణుగోపాల్ , సంజీవరెడ్డి , స్థానికంగా యాగంటి బాలకృష్ణారెడ్డి , పప్పూరు నరసింహులు గారు యోగా గురించి , వివరించడం జరిగింది, విద్యార్థులు యోగాసనాలు చేయడం జరిగింది. మరియు ముద్దనూరు రామ పవన్ రెడ్డి పులివెందుల రామ మూని రెడ్డి తదితరులు పాల్గొని భగవత్ గీత శ్లోకాలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలో భిన్నత్వంలో లౌకికత్వానికి ప్రతిరూపాలే దూదేకుల కులస్తులు

### ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం లాగే లౌకికత్వానికి ప్రతిరూపాలే దూదేకుల కులస్తులని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆదివారం స్థానిక కొర్ర పాడు రోడ్ నుండి పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న మైదానంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ నూరు బాషా దూదేకుల ఆత్మీయ సమా వేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వారి ఉద్దేశించి మాట్లాడుతూ దూదేకుల కులస్తులతో తనకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందని వారికి ఇష్టమైనదే తాను ఇష్టంగా భావి స్తానని వారికి ఇష్టం లేనిది తాను ఏనాడు ఇష్టపడనని తెలిపారు దూదేకుల కులస్తులకు కావలసిన వాటిని సమకూర్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. దూదేకుల కులస్తులు అంటే దేశంలోనే లౌకికత్వానికి ప్రతిరూపాలుగా నిలుస్తారన్నారు అటు హిందుత్వానికి ఇటు ముస్లింల ఆచారాలకు విలువనిస్తూ హిందూ ముస్లిం భాయి భాయి అన్న నిదానంతో జీవనం కొనసాగిస్తున్న వర్గం దూదేకుల కులస్తులే అని అభిప్రాయపడ్డారు. దేశంలో పరమత సహనానికి నిలువెత్తు నిదర్శనం నూర్ భాషా దూదేకుల కులస్తులేనని పేర్కొన్నారు. వాస్త వంగా దూదేకుల కులస్తులంటే పత్తిలో గింజలు వేరు చేసి దూది ఏకి పరుపులు దిండ్లు తయారు చేసే వారిని కాలక్రమమైన ఆవృత్తి అంతరించడంతో మరొక వృత్తిని అందిపుచ్చుకొని జీవన ప్రయాణం కొనసాగించారన్నారు. అన్ని వృత్తులను అవపోసన పట్టిన దూదేకులు యాచక వృత్తిలో లేకపోవడం వారి జీవన పోరాటానికి నిదర్శనం అన్నారు. దూదేకుల కులస్తులలో కూడా ఆణిము త్యాలు లాంటి వారు జన్మించారని గుర్తు చేశారు. దూదేకుల కులస్తులను సమాజంలోని కుల సంఘాలు అసమానతలు వివక్ష చూపిన మొక్కవోని ధైర్యంతో బ్రతుకు బండి ముందుకు సాగించిన వారే దూదేకుల కులస్తులని కొనియాడారు ముస్లింలు ఆదా ముస్లింలని అవమానించిన హిందువులను మిమ్ములను హిందువు కాదన్న హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని కలుపుకొని దూదేకుల కులస్తులు వెళ్లడం అభినందనీయమన్నారు. ఇలాంటి దూదేకుల కులస్తులకు తనకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందన్నారు అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాయ్ అన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం లో సుమారు 1500 కోట్లతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని ఆయన వివరించారు. మున్సిపల్ నిధుల ద్వారా 120 కోట్లతో ప్రజలకు మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో ప్రతిరోజు త్రాగునీరు రోడ్లు మురుగు కాలువలు వైద్య సేవలకు పెద్దపీటవేశామన్నారు నియోజకవర్గంలో 24 వేల మందికి ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇల్ల నిర్మాణం చేపట్టామన్నారు. నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు నూర్ అహ్మద్ మాట్లాడుతూ గతంలో తమను దూదేకుల పింజారి నదాఫ్ కులస్తులమని చెప్పుకోవడానికి సిగ్గుపడే వాళ్ళమని తెలిపారు ఈ సమావేశంలో రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ ఓతూరు రసూల్ నూర్ భాషా దూదే కుల సంఘం నాయకులు మాట్లాడుతూ నూర్ భాషా దూదేకుల కులస్తులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొద్దుటూరు పట్టణ నూర్ భాషా దూదే కుల సంఘం అధ్యక్షులు నాగూరు మాట్లాడుతూ నూర్ భాషా దూదేకుల ఆత్మీ య సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## వైయస్సార్సీపి మైనార్టీ విభాగం జిల్లా జాయింట్ సెక్రెటరీగా సయ్యద్ గౌస్ బాషా



రాజంపేట, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి మైనార్టీ విభాగం జిల్లా సంయుక్త కార్యదర్శిగా రాజంపేట పట్టణ కేంద్రానికి చెందిన మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ గౌస్ బాషా ఎన్నికయ్యారు. ఈయన ఎన్నిక పట్ల ముస్లిం మైనార్టీ సోదరులు హర్షం వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ గా నియమించబడిన సయ్యద్ గౌస్ భాషను రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి శాలవా తో ఘనంగా ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా పోలా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చురుకుగా పనిచేసే మంచి పేరు సంపాదించుకోవాలని భవిష్యత్తులో మరిన్ని మంచి పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీలర్ సుబ్రామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మునాఫ్, ముస్లిం మైనార్టీ నాయకులు పటాన్ ఖాజా మోదీన్, జుబేర్, నూర్ భాషా, మద్యాం హబీబ్, చాన్‌భాష, షేక్‌గౌస్‌బాషా, షేక్ ఎజాజ్‌లు పాల్గొన్నారు.

## నూర్ బాషా ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కే.ఖాదర్ వలి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ బాషా ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన కె.ఖాదర్ వలి నియమితుల య్యారు. ఈ మేరకు ఆదివారం మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి, వైఎస్ఆర్సిపి సీని యర్ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి,వైకాపా రాజం పేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ,ముబష్షీర్ అహ్మద్ తదితరులు ఆయనను నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూర్ బాషా ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కె.ఖా దర్ వలి నియామకం హర్షిణీయమన్నారు. తనకు సహకరించిన వైకాపా ఇన్చార్జ్ నిసార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి ఇతర నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ విభాగం జిల్లా కార్యదర్శిగా ఎస్ కే నిజాముద్దీన్



గాలివీడు, మేజర్‌న్యూస్ : వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మో హన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా వైకాపా మైనార్టీ విభాగం కమి టీని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు కేంద్ర పార్టీ కార్యాల యం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. పార్టీ మైనార్టీ సెల్ విభాగం జిల్లా కార్యదర్శి గా గాలివీడు మండల వైకాపా మైనార్టీ యువ నాయకులు ఎస్కే నిజాముద్దీన్‌ని నియమించడం జరిగింది. ఈసందర్భంగా నిజాముద్దీన్ మా ట్లాడుతూ తన నియామకంకు కృషి చేసిన నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి,ఎంపి మిథున్ రెడ్డిలకు, రాష్ట్ర జిల్లా మైనార్టీ విభాగాల అధ్యక్షులకు స్థానిక మండల వైకాపా నాయకులకు ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి,పార్టీ అభివృద్ధికి,ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి ల గెలుపుకు నిరంతర కృషి చేస్తామని తెలిపారు.

# ప్రస్తుత సమాజానికి అద్దం మౌమితా ఆలం కవిత్వం

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: నేడు దేశంలో ప్రపంచంలో జరుగుతున్న అనేక రాజకీయ, సామాజిక పరిణామాలను మౌమితా ఆలం కవిత్వం అద్దం పడుతుందని కవి మహమూద్ కొనియాడారు. మౌమితా ఆలం ఆంగ్లంలో కవిత్వం రాస్తున్న పశ్చిమ బెంగాల్ కు చెందిన కవయిత్రి ఆమె ఆంగ్లంలో రాసిన కొన్ని కవితలని విరసం సభ్యుడు, కవి ఉదయమిత్ర తెలుగులోకి అనువదించి రాయగూడని పద్యం పేరుతో ఒక పుస్తక రూపంలో తీసుకొచ్చారు. మిత్ర జ్యోతి సాహిత సంస్థ, జనవిజ్ఞా వేదిక సంయుక్తంగా పరిచయ సభను నిర్వహించారు. ఈ సభకు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పుస్తకాన్ని మహమూద్ సభికులకు పరిచయం చేస్తూ ప్రస్తుతం దేశంలో దేశం బయట ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలంటినీ చాలా స్పష్టమైన రాజకీయ అవగాహనతో బలమైన అభివ్యక్తి తో కవిత్వంగా మౌమితా ఆలం ఆంగ్లంలో రాస్తే చాలా సరళభైన తెలుగులో ఉదయమిత్ర పాఠకులకు అందించారు అన్నారు. దేశంలో ఇప్పుడు బిజెపి పాలన మత,కుల చాందసవాదాన్ని పెంచి పోషిస్తున్నదనీ, మన దేశ బహుళ సంస్కృతిని విచ్ఛిన్నం చేసేలా పరిపాలిస్తున్నదనీ, గో హత్య పేరుతో ముస్లింలనీ, దళితుల మీద హింసని ప్రయోగిస్తున్నదనీ, మహిళలకు రక్షణ లేకుండా పోయిందనీ, ఇలాంటి వస్తువులతో ఈ కవయిత్రి కవిత్వం రాశారని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే పాలస్తీనా పై ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడిని తీవ్రమైన స్వరంతో అనేక కవితలలో విమర్శించారనీ అన్నారు. విరసం మాజీ కార్యదర్శి వరలక్ష్మి మాట్లాడుతూ మౌమిత ఆలం ఈ కాలాన్ని ప్రతిబింబించే రచయిత్రి. నియంతృత్వానికి, ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా పీడిత ప్రజల పక్షాన బలమైన గొంతుక. ఒక ముస్లిం స్త్రీగా ఈరోజు ముస్లింలు ఎదుర్కుంటున్న వివక్ష పట్లే కాదు,




దళితులు, ఆదివాసీలు, వలస కార్మికులు వంటి అన్ని పీడిత సమూహాల వైపు నిలబడి ఆమె కవిత్వం రాసారు. ఒక సంక్షోభ కాలంలో రచయితలు నిర్వర్తించాల్సిన పాత్ర పట్ల స్పష్టత ఉన్న కవి, మేధావి మౌమితా. ప్రజల తరపు ప్రశ్నించే రచయితలు, మేధావులపై తప్పుడు కేసులు పెడుతూ పాలకులు వెంటాడుతున్న కాలంలోనూ సాహసోపేతంగా ఫాసిజాన్ని నిలదీస్తూ రచనలు చేస్తున్న మౌమితా ఆలం ఈ తరం రచయితలకు స్ఫూర్తిదాయకం. ఈ పుస్తకం అందరూ కొని దాచుకోదగ్గదిగా ఆమె పేర్కొన్నారు. తర్వాత నిర్వహించిన చర్చా కార్యక్రమంలో సభలో పాల్గొన్న వారందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సభకు సాహిత్యాభిమనులతో పాటు జెవివి జిల్లా అధ్యక్షుడు పోలంక శ్రీరాములు, చైతన్య మహిళా సంఘం సభ్యురాలు పద్మ, సాహితీవేత్త దాదాహయత్, జింకా సుబ్రహ్మణ్యం, సురేష్, రాంగోపాల్, అక్షత, మహిత, చంద్రశేఖర్ రావు, ప్రకాశ్, అల్లాబకశ్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్లంటే చిన్న చూపు ఎందుకు?

## రెడ్ల నుఅవమానించడం బాధాకరం

## రెడ్డి కమ్యూనిటీ యూత్ అధ్యక్షుడు ప్రదీప్ కుమార్ రెడ్డి

పులివెందుల మేజర్‌న్యూస్ : చిలకలూరిపేటలో టిడిపి జనసేన బిజెపి ఆధ్వర్యంలోప్రజాగళం సభలో మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం చాలా దారుణమని రెడ్డి కమ్యూనిటీ యూత్ అధ్యక్షుడు ప్రదీప్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభలో అంత మందిని మాట్లాడించిన చంద్రబాబు నాయుడుకు రెడ్లంటే ఎందుకు అంత చిన్న చూపు అని ఆయన ప్రశ్నించారు. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని ఒకసారి కూడా గుర్తించకపోవడం చాలా బాధాకరమన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు, రెడ్లు అంటే అసలు సరిపోదని ఆయన ధ్వజమెత్తారు. జరగబోయే ఎన్నికల్లో రెడ్లంతా ఏకమై జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రెడ్లను పట్టించుకోని ఇలాంటి నాయకులకు ఓట్లు వేస్తే ఇంకా రెడ్లను అణగతక్కుతారని ఆయన అన్నారు. రెడ్డి సోదరులు ఒక్కసారి ఆలోచించాలని ఆయన అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రదీప్ రెడ్డి

# ప్రాణం విలువైనది

## రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి

## శ్రీ వెంకటలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గురికి రక్తదానం..



వల్లూరు మేజర్‌న్యూస్: దేవుడు ఏర్పరిచిన ప్రాణం విలువైనది, ప్రాణాన్ని కాపాడుకునే బాధ్యత మనదేనని శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి అన్నారు, ఆపదని అడిగిన వెంటనే ఆదివారం శ్రీ వెంకట లక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో రిమ్స్ నందు ముగ్గురికి రక్తదానం ఏర్పాటుచేసిన ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు జన్మించడం ఎంతోమంది, ప్రాణాలు కోల్పోవడం కూడా చెప్పలేనంతమంది కానీ జననం మరణం మధ్యలో మనం ఏం చేశాం, ఒకరికైనా సహాయ పడ్డామా అంటే నేను గర్వంగా చెప్పుకుంటాను సహాయ పడుతున్నానని అదే మన సేవా దృక్పథంఅని అన్నారు, ఆకలి గల వారికి అన్నం పెట్టడం ఆకలి తీర్చడం అంటారు, అలాగే ప్రాణాపాయంలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడడం ప్రాణం నిలబెట్టడం అన్నారు, రక్తం దొరక్క ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న ఈ సమాజంలో, మనిషిని మనిషె కాపాడు కోవాలనే ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరు గమనించి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని తెలిపారు, రక్తం నిలువ ఉండటం వలన ప్రాణా పాయంలో ఉన్న వారిని కాపాడేందుకు పనికొస్తదన్నారు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ మృతి..



మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా మదనపల్లి జిల్లా ప్రభుత్వాసు పత్రికి వచ్చిన గర్భిణీ మహిళ ఆదివారం ఉదయం మృతి చెందడం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. నిమ్మనపల్లి మండలం, తవలం పంచాయతీ, కుమ్మరపల్లికి చెందిన దేవరాజు భార్య మహిత 22 రెండవ సారి గర్భం దాల్చింది. మొదటి సారి జన్మించిన కుమా రుడు ఏడాది క్రితం చనిపోయాడు. అనంతరం మహిత రెండవసారి గర్భం దాల్చి ప్రసవ నొప్పులు రావడంతో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి వస్తుండగా మూర్ఛ కనపడింది. తీవ్ర అస్వస్థతకు గురైన ఆమెను జిల్లా ఆస్పత్రి అత్యవసర విభాగానికి తరలించగానే డాక్టర్లు పరీక్షించి చికిత్సలు అందించారు. అయితే ఆమె చికిత్సలు పొందుతూ మృతి చెందింది..

# భక్తులతో పోటెత్తిన జాతర

లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్: లక్కిరెడ్డి పల్లి మండలంలోని అనంత పురం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి జాతర భక్తులతో పోటెత్తింది.ఆదివారం తెల్ల వారుజాము నుంచి కార్యక్రమాలు నిర్వ హించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు దేవాలయ శాఖ సిబ్బంది ఎటువంటి అసౌక్యరాలు కలవ కుండా ప్రత్యేక సౌకర్యాలు కలిగిం చారు , ఈ కార్య క్రమంలో ఈవో రవీంద్ర రాజు గంగమ్మ దేవ స్థానం చైర్మన్ మురికి నాటి రెడ్డయ్య ధర్మకర్తలు పూజారులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# అక్రమ మద్యం స్వాధీనం నిందితుడు అరెస్ట్...



పెద్దమండ్యం, మేజర్ న్యూస్: అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని పెద్ద మండ్యం పోలీస్ లు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం మేరకు గుర్రం కొండ మండలం టి. పసలవాండ్లపల్లి కు చెందిన రమేష్ (33) చిన్నమండ్యం రోడ్ నుండి 15 మద్యం బాటిల్ లు తీసుకొని పెద్దమండ్యం విద్యుత్ కేంద్రం సమీపంలోకి రావడంతో పోలీసులు తణికి నిర్వహిస్తుండగా అక్రమంగా 15 బాటిల్ లు అతని వద్ద ఉండటం గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పెద్దమండ్యం ఎస్ ఐ చెన్నకేశవ తెలిపారు. ఈ తణికీలో కిరణ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# గర్భిణీ, బాలింతలు జాగ్రత్తలు తీసుకోవాలి



వేంపల్లె మేజర్‌న్యూస్: గర్భిణీ, బాలింత మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడీ కేంద్రాల సూపర్వైజర్ బి.నాగరత్న సూచించారు. మండలంలోని అమ్మగారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పోషకాహారం, రక్తహీనత, ముర్రు పాలు తదితర వాటిపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం యశోద, మహిళా పోలీసు వైష్ణవి, అంగన్వాడీ టీచర్ ప్రసన్న, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం...

ములకలచెరువు , మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలో నేటి నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని మండల విద్యాశాఖ అధికారులు వెంకటరమణ, శంకరయ్య శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 300 మంది ఆదర్శ పాఠశాలలో 280మంది, బురకాయలకోట గురుకుల పాఠశాలలో 180 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని తెలిపారు. పెద్దమండ్యం సెంటరులో 191 మంది కలిచర్ల సెంటర్లో 250 మంది, విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు అవుతున్నారని మండల విద్యాశాఖ అధికారులు మనోహర్ ,రామ కృష్ణ తెలిపారు.నేడు ఉదయం 9:30 గంటలకు పరీక్షలు మొదలు అవుతాయని , అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా పిల్లలకు మంచి నీటి సౌకర్యంనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. అందరికీ బల్లలు సిద్ధం చేసినట్లు తెలిపారు. హాల్ టికెట్ చూపి బస్సుల్లో ఉచితంగా తొందరగా సెంటర్ కు చేరుకోవాలని, ఇన్విజిలేటర్ లతో సహా ఎవరూ సెల్ ఫోన్లు తీసుకు రాకూడదని తెలియజేశారు. పరీక్షలు. మార్చి 18 నుండి 30 వరకు జరగనున్నాయి. చీఫ్ సూపరింటెండెంట్ లు భాగ్యమ్మ, , డిపార్టమెంటల్ ఆఫీసర్ రమేష్, , ఉపాధ్యాయులు సోమశేఖర రెడ్డి,ద్వారక పాల్గొన్నారు.